తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :03, సంచిక :62 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం ఆగస్టు 27, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులకు శ్రేయోభిలాషులకు తెలుగు వెలుగు యాజమాన్యం తరఫున వినాయక చవితి శుభాకాంక్షలు మీకు మీ కుటుంబాలకు ఆ వినాయకుడు ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటూ...

### గమనిక :-

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు మా కార్యాలయంకు సెలవు కావున గురువారం మా పత్రిక వెలువడదు. తిరిగి శుక్రవారం పునః ప్రారంభం

## ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి

# మారుతి

- తొలి ఇవి- విటారా
- ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి
- లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్
- ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ



2లో



## గవర్నర్లకు విచక్షణాధికారం

**ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు**

**ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 26(తెలుగు వెలుగు):** గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మిగతా2లో...

## స్థానిక ఎన్నికలపై


# కసరత్తు




**ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్**

**28లోపు ముసాయిదా జాబితా ప్రకటన**

**హైదరాబాద్, ఆగస్టు 26(తెలుగు వెలుగు):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిపై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు మిగతా2లో...



## జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

**ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత**

**హైదరాబాద్, ఆగస్టు 26(తెలుగు వెలుగు):** జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన మిగతా2లో...

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



**హైదరాబాద్, ఆగస్టు 26(తెలుగు వెలుగు):** ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ మిగతా2లో...

## నేడు ఖైరతాబాద్ వినాయకుడికి

# ప్రాణప్రతిష్ట

**● మట్టితో పాటు సంప్రదాయ రంగులు ● నేడు పూజలతో అంకురార్పణ**



**హైదరాబాద్, ఆగస్టు 26(తెలుగు వెలుగు):** వినాయకచవితి అనగానే ఖైరతాబాద్ గణేషుడే గుర్తుకు వస్తాడు. ఈసారి కూడా ఖైరతాబాద్ వినాయకుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాడు. భారీ గణపతిని మట్టితో చేశారు. గణేష్ విగ్రహం తయారీ పూర్తి అయింది. ఏటా హైదరాబాద్‌లో ఎటు చూసినా వినాయకచవితి సందడే కనిపించేది. వినాయక చవితి అంటేనే బోలెడంత జోష్ ఉండేది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. గల్లీ గల్లీలోనూ ఎక్కడ చూసినా గణపయ్య పేరే వినిపించేది. హైదరాబాద్‌లో వినాయక చవితి పండగ ప్రత్యేకతే వేరు. విగ్రహం ప్రతిష్టాపన దగ్గర నుంచీ నిమజ్జనం వరకూ అంతా భక్తి భావంతో ఉప్పొంగిపోతారు. ఘనంగా జరుపుకునేందుకు ఆరాటపడతారు. తమకు తోచిన విధంగా విగ్రాహాలు మిగతా2లో...



## బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర


### - పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు

**పాట్నా,ఆగస్టు 26(తెలుగు వెలుగు):** బీహార్‌లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంక మిగతా2లో...

## భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు

**నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు**

**సవాళ్లకు సిద్దంగా ఉన్నామన్న ఆర్‌బిఐ**




2లో

## విశాఖలో రెండు యుద్ధనౌకలు

# జాతికి అంకితం

### - ఆపరేషన్ సిందూర్ ముగియలేదన్న రాజ్‌నాథ్



**విశాఖపట్నం,ఆగస్టు 26(తెలుగు వెలుగు):** ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. పాక్ ఉల్లంఘనలరకు పాల్పడితే మరోమారు బుద్ధి చెప్పడానికి సైనిక బలగాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి', 'హిమగిరి'లను విశాఖపట్నంలో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. మిగతా2లో...

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే..

# రాజకీయ సన్యాసం

**ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్**

**ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది**

**మాది నిజంగానే దేవుళ్ల పార్టీ**

**పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్**



**కరీంనగర్, 26(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న మిగతా2లో...

బుధవారం,
27 ఆగస్టు 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# గవర్నర్లకు విచక్షణాధికారం

(మొదటి పేజీ తరువాయి)

మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

(మొదటి పేజీ తరువాయి)

వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని చత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వివరించింది. తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. కాకినాడ, పోలవరం, ఏలూరులో భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టించేందుకు ఆసక్తి చూపిస్తారు. రెండు, మూడు వారాల క్రితం నుంచే వినాయకచవితి ఉత్సవాల కోసం ఏర్పాట్లు మొదల య్యాయి. ఈసారి కూడా గణేష్ పండుగ కోసం ఉత్సాహంగా ఏర్పాట్లు చేసుకు న్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ గణేష్ ప్రత్యేకా కర్శణ. ప్రతి ఏడాది విశేష అలంకరణతో భక్తుల కు దర్శనమిచ్చే ఖైరతాబాద్ గణపతి ఈసారి మరింత శోభాయమానంగా తయార య్యాడు. వినాయకుడిని పూజిస్తే లోకకల్యాణం జరుగుతు ందని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని నమ్మకం. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు, సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాలు అందించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందచేశారు.

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ.. బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నా మన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# విశాఖలో రెండు యుద్ధనౌకలు జాతికి అంకితం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థం ఈ నౌకల సొంతం అని తెలిపారు. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

● కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం




హైదరాబాద్, ఆగస్టు 26(తెలుగు వెలుగు): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి మారుతి

- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోదీ




గాంధీనగర్,ఆగస్టు 26(తెలుగు వెలుగు): భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని హన్సల్‌పూర్ మారుతీ సుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనొ పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

# భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు

**నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు**

**సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ**



వాషింగ్టన్,ఆగస్టు 26(తెలుగు వెలుగు): భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం

(మొదటి పేజీ తరువాయి)



ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 27 ఆగస్టు 2025

## ఏర్గట్లలో ఇందిరమ్మ కాలనీను పరిశీలించిన అధికారులు



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల, మండలం)** ఏర్గట్ల మండల కేంద్రం ఏర్గట్ల లోని ఇందిరమ్మ కాలనీను ఎంపీవో శివచరణ్ స్థానిక పంచాయతీ కార్యదర్శి జాకిర్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ వాసులు ఎంపీవోతో మాట్లాడుతూ.. మురికి కాల్వలు లేకపోడంతో కాలనిలో ఇబ్బందిగా ఉందని, వెంటనే మురికి శుభ్రం చేయించి డ్రైనేజీ లు ఏర్పాటు చేయాలనీ అన్నారు. దీనితో పాటు ఇందిరమ్మ కాలనిలో పిచ్చి మొక్కలు ఎపుగా పెరిగాయాని, దోమల బెడదా ఎక్కువగా ఉందని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు ఎంపీవో తో అన్నారు. కాలనీ లో శుభ్రత చర్యలు చెపడ్తామని ఎంపీవో అన్నారు.

## ముస్సిపల్ కమిషనర్. శివాజీ నిశాలువాతో సత్కారించిన బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్



**సదశివాపేట ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణం లోని పురపాలక సంఘం కార్యాలయం లో నూతనంగా సదశివాపేట పట్టణానికి విచ్చేసిన ముస్సిపల్ కమిషనర్ శివాజీ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించిన బి ఆర్ ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్.ఈకార్యక్రమం లో ముస్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ మరియు తాజా మాజీ కౌన్సిల్ సభ్యులు BRS నాయకులు పాల్గొన్నారు.

## పంచశీల పాఠశాలలో వినాయక చవితి ఉత్సవాలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలోని పంచశీల స్కూల్లో మంగళవారం వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు వినాయకుడు, శివ పార్వతుల వేష ధారణలో ఆకట్టుకున్నారు. శివ పార్వతులు వినాయకునికి ఆశీర్వాదం ఇవ్వడం ఆకట్టుకుంది. విద్యార్థులు పసుపు, మట్టితో తయారుచేసిన వివిధ ఆకృతులను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను పూజించండి... బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఏ.ఎస్ రాజు నగర్ కమిటీ హాల్ వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఏ.ఎస్ రాజు అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.ఎల్ నర్సింహా రావు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ఆదిలక్ష్మి వరద బాధితులకు ఆపన్నహస్తం



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి,రాజమహేంద్రవరం):** ప్రతి ఏడాది ఎగువ ప్రాంతాల్లో కురిసే వర్షాలతో గోదావరి నది ఉధృతమై, మధ్య లంకల్లో నివసించే పేద ప్రజల గుడిసెలు వరదకు గురై కొట్టుకుపోతున్నాయి. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ పునరావాస కేంద్రాల్లో బాధితులను ఉంచి ఆహారాన్ని సరఫరా చేస్తోంది.పునరావాస కేంద్రాల్లో ఎక్కువగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఉండటంతో ఎల్లప్పుడూ ప్రజా సేవలో ముందుండే వి ఫర్ పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సన్ని వారిని ప్రత్యక్షంగా సందర్శించారు. అక్కడి పరిస్థితులను గమనించి, ప్రభుత్వ సహాయంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమని గుర్తించారు.ఈ విషయాన్ని ఆయన అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషులు లయన్ అడ్వకేట్ శ్రీమతి ఆదిలక్ష్మికి వివరించగా వెంటనే స్పందించి మరుసటి రోజునే బాధితులకు ఆపన్నహస్తం అందించారు. 100 మంది పిల్లలకు బిస్కెట్లు, పండ్లు, చాక్లెట్లు, 50 మంది వృద్ధులకు బ్రెడ్, పండ్లు, 10 మంది గర్భిణీ స్త్రీలకు బ్రెడ్, ఖర్జూరం, పండ్లు, పచ్చడి, హాట్ చిప్స్ తదితర ఆహార పదార్థాలను అందజేయడమే గాక వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ధైర్యం చెప్పారు.

## జగద్గిరిగుట్ట సగర సంగం ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమల పంపిణీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జగద్గిరిగుట్ట సగర సంగం ఆధ్వర్యంలో మంగళవారం షిరిడి హిల్స్లోని సగర సంగం కార్యాలయంలో మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సగర సంఘం నాయకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించిన అనంతరం నిమజ్జనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సగర సంగం అధ్యక్షులు రామకృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ సాగర్, కోశాధికారి భీమయ్య సాగర్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పి రాంసాగర్, వైస్ చైర్మన్ ఎం రాములు సాగర్, సాగర సంగం స్టీరింగ్ కమిటీ సభ్యులు కేపీ రాములు సాగర్, గౌని సత్యనారాయణ సాగర్, ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, ఆర్కే దయాసాగర్, గంగాధర్ సాగర్, యువజన సంఘం నాయకులు సిహెచ్ శేఖర్ సాగర్, డి భాస్కర్ సాగర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డిని పరామర్శించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల పరమపదించారు. మంగళవారం ఉదయం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జైపాల్ రెడ్డి నివాసంలో వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామచంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం: బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలనగర్లో డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కార్యాలయం వద్ద కార్పొరేటర్ స్థానిక ప్రజలకు మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయాలని సూచించారు.



## సత్సంగ్ ద్వారా అందరూ సన్మార్గంలో నడవాలి సత్సంగ్ కార్యక్రమం ముగింపు

- వీరశైవ లింగాయత్ సమాజం



**సదాశివపేట ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదశివాపేట వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ వారిచే శ్రావణమాసం సందర్భంగా స్పర్శ వేది అనే పుస్తకం శివ శ్రీ నల్ల బసవరాజు రచించిన దానిపై అనుదినము సత్సంగ్ లో చర్చించి ఈరోజు ముగింపు కార్యక్రమం చేశారు, అనంతరం అధ్యక్షులు గందిగారాజు వారిని ఘనంగా సన్మానించి మాట్లాడుతూ సత్సంగ్ ద్వారా అందరూ సన్మార్గంలో నడవాలని కోరారు, తెలియని విషయాలపై చర్చించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, కోశాధికారి అమరాధి రాచన్న, సమాజ సభ్యులు , రమేష్, రవి, సురేష్ , శేఖర్, , సతీష్, , , షాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్,లోకేష్, మల్లేశం,, వైద్యనాథ్, నాగు,బసవరాజ్ అంజప్ప, సాయిబాబా,విట్టల్ రెడ్డి శ్రీనివాస్, శివ, వీరప్ప భద్రప్ప, అంజయ్య, బీమరావు మరియు మహిళా సభ్యులు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు అనిమిశెట్టి అన్నపూర్ణ, కవిత, సావిత్రి, చంద్రకళ,అనురాధ సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది: శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 2 , బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంని కోరారు. వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ తీరుపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అధికారులతో కలిసి కెపిహెచ్బి డివిజన్లోని నాలుగో ఫేస్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని ఎంతోమంది నిరుపేదలు ఆనాడు దీనిని పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఉపయోగించుకున్నారనీ కానీ నేడు కనీస మెయింటినెన్స్ కూడా చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు, జంతువులు వ్యర్థాలతో అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారవడంతో ఎందుకు ఈ పరిస్థితి తీసుకొచ్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన మెయింటినెన్స్ చేసి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు. తిరిగి మరమ్మత్తులు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్ది నిరుపేదలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దకపోతే తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఈఈ రమేష్ ,డి ఈ శంకర్, అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై జరిగిన దాడిని నిరసిస్తూ కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కోర్టు విధుల్లో భాగంగా వెళ్లిన న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై జరిగిన దాడిని నిరసిస్తూ కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి కోర్టు ముఖద్వారం ముందు నిరసన తెలిపారు. కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ కోర్టు బెయిలిఫ్ తో కలిసి కోర్టు ఆర్డర్ను అమలు పరచడానికి ఎక్స్క్యూషన్ ఆర్డర్ ఫర్ ప్రాపర్టీకి వెళ్లిన న్యాయవాది శ్రీకాంత్ తోపాటు కోర్టు సిబ్బందిపై చేసిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని న్యాయవాదులు పిలుపునిచ్చారు. తరచూ న్యాయవాదులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తక్షణమే తీసుకురావాల్సిన అవసరం ఉందని, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు అందరిని కలుపుకొని తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాడి సాధించాల్సిన అవసరం ఉందని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని సహచర న్యాయవాదిపై జరిగిన దాడి పట్ల తమ నిరసన తెలిపారు. కూకట్పల్లి కోర్టు బారాసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులతో పాటు సీనియర్ న్యాయవాదులు , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఉన్న బంగారం దుకాణాలలో భద్రత పెంచాలి..

**సుమారు 150 మంది బంగారం దుకాణదారులతో భద్రత సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ..**

**సిసి కెమెరాలను, వాల్ సెన్సార్ లను ఏర్పాటు చేసి, భద్రతను బలోపేతం చేయాలి..**

**లైసెన్స్ ఆయుధాలు కలిగిన సెక్యూరిటీనియమించుకోవాలి**

**అపరిచిత, అనుమానిత వ్యక్తుల నుండి బంగారం కొనుగోలు చేయరాదు..**

**జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** వ్యాప్తంగా ఉన్న బంగారం దుకాణాల భద్రతను మరింత బలోపేతం చేయడం కోసం జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సుమారు 150 మంది బంగారం దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ – జిల్లాలోని అన్ని బంగారం దుకాణాలలో సీసీ కెమెరాలు, వాల్ సెన్సార్లు, అలారమ్ వ్యవస్థలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, లైసెన్స్ ఆయుధాలు కలిగిన సెక్యూరిటీనినియమించుకోవాలి సూచించారు. అపరిచిత లేదా అనుమానిత వ్యక్తుల నుండి బంగారం కొనుగోలు చేయరాదని, దొంగసొత్తుకు సంబంధించిన ఆనవాళ్లను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. దుకాణ భద్రత, ఆర్థిక లావాదేవీల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని, జిల్లా పోలీసు అధికారుల ఫోన్ నెంబర్స్ కలిగి ఉండాలని, అత్యవసర సమయంలో డైల్ -100 చేయాలన్నారు. జిల్లాలో నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని, భద్రతా చర్యలు ప్రతి ఒక్కరూ అమలు చేయాలని జిల్లా ఎస్పీ దుకాణదారులను కోరారు. ఈ మీటింగ్ నందు సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, వివిధ గోల్డ్ షాప్ లకు చెందిన సుమారు 150 మంది యజమానులు, గోల్డ్ స్మిత్ లు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులు ఏర్పాటు చేద్దాం ప్లాస్టర్ ఆఫ్ పాలిష్ వ్యతిరేకిద్దాం

**● శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ మాలి పటేల్ అరవింద శ్రీ**









**సదాశివపేట ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో పర్యావరణ పరిరక్షణ అంశంపై సందేశం ఇస్తూ రేపు జరగబోయే వినాయక చవితి సంబరాలను గురించి , ప్రమాదాల జరగకుండా జాగ్రత్తలు విద్యార్థులకుతెలియజేశారు .ఈరోజు పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యార్థులు మట్టి గణపతులు ఎంతో చక్కగా తయారు చేయడం జరిగింది చక్కటి శోభాయామానంగా తయారుచేసినారు. విగ్నేశ్వరుని విగ్రహాంలు తయారు చేసిన విద్యార్థులకు ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది . రేపటినుండి జరగబోయే వినాయక ఉత్సవాల్లో విద్యార్థులు సూచనలు ఉపాధ్యాయులు చెప్పే జాగ్రత్తలను పాటించి సంబరాలు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు కరెంటు వైర్ల దగ్గర వినాయక మండపాల దగ్గర వాహనాల దగ్గర నిమజ్జన స్థలం వద్ద నిమజ్జన ఊరేగింపులో సాధ్యమైనంత వరకు మీ తల్లిదండ్రులను అనుసరించి జరుపుకోవాలని సూచించారు మీరు క్షేమంగా ఉంటేనే మీ తల్లిదండ్రులు మీ ఉపాధ్యాయులు మీ బంధువులు సంతోషంగా ఉంటారు అని అన్నారు మీరు చేసిన ఈ మట్టి విగ్రహాలు పాఠశాలలో చేయడమే కాదు మీరు ప్రతి ఒక్కరు కూడా మీ ఇండ్లలో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయడానికి మీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయాలి ప్లాస్టర్ ఆఫ్ పాలిష్ తో తయారుచేసిన రంగురంగుల విగ్రహాలను నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మాణం చేద్దామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారుఈ తయారీలో ప్రథమ బహుమతి అప్పా జబిన్ ద్వితీయ బహుమతి కార్తీక్ తృతీయ బహుమతి చరణ్ తేజ్ బృందాలు

# మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణంలోని 31,32 వార్డులో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు ... మాజీ CDC చైర్మన్ విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామప్ప ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.. వార్డు ప్రజలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కలను పంపిణీ చేశారు ... ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచించారు...కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా చెట్లు నాటాలని చింత ప్రభాకర్ పేర్కొన్నారు...కార్యక్రమంలో మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, విఠల్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, నవీన్,వార్డు మహిళలు ఉన్నారు...

# 9 ఏళ్ళుగా తీవ్ర అనారోగ్యంతో ఉన్న బాలికకు జగ్గారెడ్డి చేయూత..

**3 లక్షల ఆర్దిక సహాయం చేసిన జగ్గారెడ్డి..**

**హైదరాబాద్‌లో కార్పోరేట్ ఆసుపత్రిలో బాలిక చికిత్స కు సహాయం చేస్తానని హామీ ఇచ్చిన జగ్గారెడ్డి..**

**తమ ధీన స్థితిని గాంధీ భవన్ మీడియా కు చెప్పడం తో విషయాన్ని జగ్గారెడ్డి కి చేరవేసిన గాంధీ భవన్ మీడియా..**









**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** మహాబూబాబాద్ జిల్లా ,కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన సుష్మ 9 సంవత్సరాల వయస్సు లో అనారోగ్యానికి గురైంది..దసరా పండగ సంధర్భంగా అమ్మమ్మ ఇంటికి వెల్లిన సుష్మ... అనుకోకుండా జరిగిన పొరపాటు తో చపాతీ పండి లో చీమల మందు కలిసిన చపాతీ తిని తీవ్ర అనారోగ్యం పాలైంది.గత 9 సంవంత్సరాలు గా మంచానికే పరిమితమైంది సుష్మ..ఆర్థిక స్థోమత లేకపోవడంతో తండి చెవుగాని మహేష్ ,కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స అందించలేకపోయారు.విషయం తెలుసుకున్న జగ్గారెడ్డి... తండ్రి మహేష్ ను పిలిపించి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.డాక్టర్ చంద్రశేఖర్ తో మాట్లాడి అన్ని రకాల వైద్య పరిక్షలు చేసి ...ఎలాంటి వైద్యం చేస్తే పాప మళ్ళీ లేచి నడవగలదో చెప్పాలని సూచించిన జగ్గారెడ్డి..సర్జరీ లాంటి చికిత్స అవసరం అయితే తాను మరికొంత ఆర్దిక సహాయం చేయడమే కాకుండా సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి పూర్తి వైద్య ఖర్చు లు ప్రభుత్వం భరించేలా చూస్తానని హామీ ఇచ్చిన జగ్గారెడ్డి..జగ్గారెడ్డి 3 లక్షల ఆర్దిక సహాయం చేస్తూ... సుష్మ ఆరోగ్యానికి తమవంతుగా ఆర్దిక సహాయం చేయాలని కోరారు.ఆర్థిక సహాయం చేయాలనుకునే వారు తండ్రి మహేష్ నెంబర్ ను 9553461480 కాంట్రాక్టు చేయాలని కోరారు..

# ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలి: విజయ్ కుమార్

**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** రైతులు రసాయనాలపై ఆధారపడకుండా పర్యావరణానికి మేలు చేసే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ్ కుమార్‌పిలుపు నిచ్చారు.మంగళవారం అనపర్తి మండలం ఏ.సావరంలో వ్యవసాయ అధికారులతో కలిసి పర్యటించి, ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులను కలుసుకున్నారు.ప్రకృతి పద్ధతుల్లో సాగు చేస్తున్న పొలాలను పరిశీలించి, రైతులతో ముచ్చటించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం విస్తీర్ణం ఎంత ఉందో అధికారులను అడిగి తెలుసుకుని రైతులను ఈ పద్ధతికి ప్రోత్సహించాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయం ప్రయోజనాలు వివరిస్తూ రైతులతో కలిసి డ్రమ్ సీడర్ ద్వారా విత్తనాలు వేసిన ఆయన, ప్రకృతి వ్యవసాయం ద్వారా మట్టిలో సారాన్ని పెంపొందించుకోవచ్చని నీటి వినియోగం తగ్గుతుందని, రసాయన ఎరువులు, పురుగుమందులు ఉపయోగించకుండా ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని విజయ కుమార్ వివరించారు. ఈ విధానం రైతుల ఉత్పత్తి ఖర్చులను తగ్గించి ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వినియోగదారులకు సురక్షితమైన ఆహారం అందిస్తుందని చెప్పారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా పర్యావరణానికి మేలు కలగడమే కాకుండా, రైతుల, వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ఇది గొప్ప పరిష్కారం అని విజయ్ కుమార్. అందువల్ల ప్రతి రైతు ఈ పద్ధతిని ఆచరణలో పెట్టాలని” పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కృష్ణ, డెల్టా జిల్లాల ప్రాజెక్టు మేనేజర్లు, మండల వ్యవసాయ అధికారులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.





# మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలు మాత్రమే వాడి పర్యావరణాన్ని పరిరక్షించాల్లీ





**సదాశివపేట ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** ప్రభుత్వడిగ్రీకళాశాలఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మట్టి విగ్రహాలను సిద్దాపూర్ గ్రామ ప్రజలకు ఇవ్వడం జరిగింది మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలు మాత్రమే వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బంగ్లా భారతి చెప్పారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ సిద్దులు శకుంతల మంజుల శంకరయ్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులు రసాయనికాలతో తయారుచేసిన వినాయక విగ్రహాలు వాడవద్దని ప్రజలను చైతన్యం చేస్తూ ర్యాలీ నిర్వహించినారు

# సంస్కృతిక సేవ సమితి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ...

**- విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**




**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** ఆల్విన్ కాలనీలోని జలకన్య సెంటర్ వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా సంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఇన్‌ఛార్జ్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సాయి, ప్రభాకర్, శ్రీనివాస్, సురభి రమేష్ రావు, రాజు, సాయి, మధు, మున్నీర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# మా కాలనీ రోడ్డు సందర్శించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి



**సదాశివపేట ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట గౌరవనీయులైన మున్సిపల్ కమిషనర్ సార్ నమస్కరించి విన్నవించుకోవడం ఏమిటంటే తేదీ 20 ఆగస్టు 2025 రోజు మాజీ కమిషనర్ మేడంకి మా కాలనీ యొక్క రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయానికి వస్తే అక్కడ వారు అందుబాటులో లేక మున్సిపల్ మేనేజర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. మేనేజర్ సార్ ఈ విషయం కమిషనర్ మేడం కి తెలియపరుస్తాను అని మాట ఇవ్వడం జరిగింది. కానీ అనుకోకుండా కమిషనర్ మేడం ట్రాన్సఫర్ అయి వెళ్లిపోయారు. కనుక ఈ విషయం మీ దృష్టికి తేవాలని మరొక్కసారి మా కాలనీ రోడ్డు సందర్శించి మరమ్మత్తులు చేపడతారని ఆశిస్తున్నాము

# ఉచిత శిక్షణ ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకోండి!

**ములుగు. ఆగస్టు 26:** ములుగు జిల్లాలోని నిరుద్యోగులు జిల్లా ఉపాధి కార్యాలయం చేత నిర్వహించే ఉచిత శిక్షణ ఉద్యోగ కల్పనకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి తులా రవి తెలిపారు. 100 మంది. నిరుద్యోగులకు 52 రోజులపాటు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన, వసతి కల్పిస్తారన్నారు. ఈనెల 30లోగా జిల్లా సంక్షేమ భవన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
బుధవారం,
27 ఆగస్టు 2025



# దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రజలకు సాండ్ బజార్ నుండి ఇసుక సరఫరా

**• ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇసుక ను అందించటమే లక్ష్యంగా సాండ్ బజార్‌ల ఏర్పాటు • సాండ్ బజార్ ప్రారంభోత్సవం - ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా • వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** పరిధిలో,ఆందోల్ నియోజకవర్గం లో, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగుపేట – జోగిపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన ఇసుకను సరసమైన ధరలో అందించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యం. దళారుల బెడద లేకుండా, పారదర్శక పద్ధతిలో, నేరుగా ప్రజలకుఇసుకఅందించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .ఇసుక తరలింపు వాహనాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో సాండ్ బజార్లు,ఆందోల్ నియోజకవర్గం సహా జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో ఒక సాండ్ బజార్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని వలన ప్రజలు తక్కువ దూరంలోనే అవసరమైన ఇసుకను సులభంగా పొందగలరని ఆయన పేర్కొన్నారుఇళ్ల నిర్మాణం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.సంగారెడ్డి జిల్లాలో సహజసిద్ధమైన ఇసుక రీచ్‌లు లేవు. ఈ కారణంగా ఇక్కడి ప్రజలు ఇప్పటివరకు అధిక ధరలకు, మధ్యవర్తుల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది.ఇకపై లబ్ధిదారులు, గృహనిర్మాణదారులు తక్కువ ధరలో, నాణ్యమైన ఇసుకను ఈ బజార్ల ద్వారా పొందవచ్చని మంత్రి తెలిపారు.ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారుసాండ్ దళారుల బెడదను పూర్తిగా అరికట్టాలని



మంత్రి స్పష్టం చేశారు. ఇసుక సరఫరా ప్రక్రియలో ఎవరైనా దళారుల మాదిరిగా వ్యవహరించినా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైనింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, హౌసింగ్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో ఇసుక కొరత సమస్య రాకూడదు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి కావలసినంత ఇసుక సాండ్ బజార్లలో నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని మంత్రి అధికారులను ఆదేశించారు.సాండ్ బజార్ల ఏర్పాటు వలన స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న కాంట్రాక్టర్లు, మేస్త్రీలు కూడా నాణ్యమైన ఇసుకను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు. ఇసుక సరఫరా ఆన్‌లైన్‌లోనూ పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా , జిల్లా అదనపు ( స్థానిక సంస్థలు)కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా. మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘుబాబు,జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , పిఎసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి , హౌసింగ్ , రెవిన్యూ , పోలీస్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

## రెవ జార్జ్.బి గార్డెన్ దొర వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 26.**రెవ జార్జ్ బి గార్డెన్ దొర గారి 33వ వర్ధంతి సందర్భంగా ఈరోజు జహీరాబాద్ పట్టణం లిలల్లిపూర్ యం.ఆర్.హెచ్.ఎస్ గార్డెన్ నగర్ లో గల వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఈ కార్యక్రమంలో సామెల్,రాజు, యస్ గోపాల్,వివిధ చర్చ్ ల పాస్టర్ లు క్రిస్టియన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు......

## విద్యుత్ ప్రమాదం సంభవించకుండా చర్యలు

**షాద్ నగర్ ఏడి విద్యుత్ శాఖ ఏడి సత్యనారాయణ**

**ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను పరిశీలించిన పట్టణ ఏఈ వినోద్**

షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ లైన్ లో మూలమలుపు పై ఉన్న ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్ వైర్ల బారిన ఎవరు పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని షాద్ నగర్ విద్యుత్ శాఖ ఏడి సత్యనారాయణ, పట్టణ ఏఈ వినోద్ లు మంగళవారం మీడియాలో వచ్చిన కథనాన్ని పరిశీలించిన అనంతరం సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ఫార్మర్ దిమ్మె కొంచెం తక్కువ ఎత్తుకు ఉన్నందున దీనిని పెంచుతామని ప్రమాదాలు జరగకుండా సంబంధిత చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తున్నారని ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# అందోల్ నియోజకవర్గ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**• నియోజకవర్గ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష.**





**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** అందోల్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల లో జరుగుతున్న నిర్మాణం పనులు, అభివృద్ధి పనుల పై అందోల్ పాలిటెక్నిక్ కళాశాలలో విస్తృతస్థాయిలో మంత్రి సమీక్ష జరిపారు.అందోల్ నియోజకవర్గంలోని విద్యా సంస్థల అభివృద్ధి, మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచించారు. నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థల పరిస్థితులను సమీక్షించి, అవసరమైన వసతుల కల్పనపై ప్రిన్సిపాల్‌లు, అధికారులతో మంత్రి చర్చించారు.నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత -విద్యాసంస్థలలో మౌలిక వసతుల బలోపేతంమంత్రి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు పునాదిగా నిలుస్తాయని, అందుకే ప్రతి విద్యాసంస్థలో అవసరమైన సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో పుల్కల్, అందోల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు అందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ, శివ్వంపేట పాలిటెక్నిక్, సంగుపేటలో వ్యవసాయ పాలిటెక్నిక్ వంటి సంస్థల ప్రస్తుత పరిస్థితులు చర్చకు వచ్చాయి. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకుని, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.ఆక్సాన్ పల్లి, పోతుల బొగడ, బస్వాపూర్‌లోని మోడల్ స్కూళ్లు, అలాగే సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అందోల్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, సింగూర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌లలోని సౌకర్యాల పరిస్థితులపై కూడా విస్తృత చర్చ జరిగింది. విద్యార్థులకు వసతి, ఆహారం, క్రీడా



సదుపాయాల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా సూచనలు జారీ చేశారు.**బుదేరా మహిళా డిగ్రీ ,పీజీ కళాశాలను మోడల్ తీర్చిదిద్దాలి.**తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, బుదేరా విద్యాసంస్థ ప్రాధాన్యం పై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఈ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, హాస్టల్లో వసతి సదుపాయాల పెంపు, డార్మెటరీ సౌకర్యాలు, డైనింగ్ హాల్ విస్తరణ, నూతన కిచెన్ పరికరాలు, ల్యాబ్ సామగ్రి వంటి అవసరాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఈ టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ రవి కుమార్ , రెవిన్యూ , పోలీస్ , వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

# ఆధ్యాత్మిక పరివర్తన అంటే ఇదేనా..

**• షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు • ఐక్యత రాగం అంటే.. గల్లీకో గణేషుడా.. • ప్రజల భక్తి సెంటిమెంటు వ్యాపారులకు కాసుల పంట • సమాజంలో దేవుడంటే పాపబీతి ఇదేనా.. • విఘ్నరాజుతో ప్రజలకు విఘ్నాలు కల్పించడం మహా పాపం • అనేక గణేష్ మండపాల వల్ల చెరువుకుంటలలో కాలుష్యం, ప్రమాదాలు**



దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణేష్ చవితి ఉత్సవాలు భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన, సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంలో ఆధ్యాత్మిక వేత్తల కృషి అనన్య సామాన్యం అని.. గ్రామానికి ఒక గణేష్ మండపం ఏర్పాటు చేసి ప్రజలలో ఐక్యత రాగాన్నీ పెంచే విధంగా ఆనాడు ఉత్సవాలు ఉండేవని కానీ నేడు ఆధ్యాత్మిక పరివర్తనకు వ్యతిరేకంగా సమాజంలో ప్రస్తుత పరిస్థితులు తయారయ్యాయని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ.. ప్రస్తుత సమాజంలో గణేష్ ఉత్సవాలను రాజకీయంగా మలచడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. విరివిగా వినాయక మండపాలను ఏర్పాటు చేసి ప్రజలకు నానా ఇబ్బందులు సృష్టించడం ఆ విఘ్నాధిపతికి కూడా నచ్చదని తీవ్ర అభ్యంతరము వ్యక్తం చేశారు. వినాయక చవితి వచ్చిందంటే చాలు గల్లీకో వినాయకుడు, ప్రతి ఊరిలో పదుల సంఖ్యలో గణేష్ మండపాలు, చివరకు కులానికో వినాయకుడు, పొలానికో వినాయకుడు ఏర్పాటుచేసి ఐక్యత రాగాన్నీ చేతులారా తుంచేస్తున్నారని బక్కని ఆవేదన వ్యక్తం చేశారు. గణేష్ ప్రతిమల వ్యాపారం చేస్తూ అనేకచోట్ల వందలాది వేలాది విగ్రహాలు ఏర్పాటు చేసి మార్కెట్లలో ప్రజలకు అనేక ఇబ్బందులు కల్పిస్తున్నారని, ప్రజల రాకపోకలకు అనేక అవంతరాలు కల్పిస్తున్నారని ఆవేదన చెందారు. సమాజంలో నానాటికి ఆధ్యాత్మికత పట్ల పాపబీతి లేకుండా పోతుందని కొందరు రాజకీయ నాయకులు కూడా తమ రాజకీయ ప్రాబల్యం కోసం వినాయకులను ఇప్పించడం, వాడవాడలా మండపాలు ఏర్పాటు చేసి జనజీవనానికి ఆటంకాలు కల్పిస్తున్న విషయాలు కూడా నిత్యం చూస్తున్నామని అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు వినాయక చవితి పండగ ఎలాంటి విఘ్నాలు కలగకుండా చేసే పండుగని, అలాంటి వినాయక చవితి పండుగను కొందరు రాజకీయంగా మరికొందరు వ్యాపారంగా మార్చేయడం ఆధ్యాత్మికవేత్తలకు సైతం నిరాశ నిస్పృహలను గురి చేస్తుందన్నారు. ఆధ్యాత్మికతతో మనుషుల పరివర్తన రావాలని కానీ పరివర్తన మాట అటు ఉంచితే ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ఇలాంటి కార్యక్రమాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పోటా పోటీగా వినాయకులను తీసుకువచ్చి గల్లికో గణేశుడిని నిలబెట్టడం కెమికల్ రంగులతో తయారుచేసిన వాటిని చెరువుకుంటలో వేయడం వల్ల ప్రమాదకరమైన కెమికల్స్ చెరువుకుంటలో కలవడం.. అదేవిధంగా నీటిలో జీవించే జీవరాశులకు కూడా ఇది ప్రమాదకరమని తెలిపారు. అంతేకాకుండా భూగర్భ జలాలు కూడా కలుషితం అవుతాయని పేర్కొన్నారు. ఎవరైనా ప్రజలు ఈత కోసం చెరువుకుంటలకు వెళితే గణేషు తయారీకి వాడే ఇనుప చువ్వలు తగిలి ఈత కోసం వెళ్లే వారు ప్రమాదం బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజల ఆధ్యాత్మిక సెంటిమెంటును ఆసరగా చేసుకుని ఓవైపు వ్యాపారులు గణేష్ విగ్రహాలను విచ్చల విడిగా విక్రయాలు జరుపుతుంటే మరోవైపు రాజకీయ పార్టీల నాయకులు కూడా రాజకీయ స్వార్థం కోసం ప్రయత్నిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. **గంజ్ లో గణేశుల విచ్చల విడి వ్యాపారంపై ఆగ్రహం** షాద్ నగర్ పట్టణంలోని గంజ్ లో వినాయకుల ప్రతిమలను విక్రయించే వ్యాపారులు వందలదిగా గణేష్లను తీసుకువచ్చి.. మార్కెట్లో రోడ్లన్నీ బ్లాక్ చేసి ప్రజలకు నడవలేని పరిస్థితి కల్పించారని తెలిపారు. వాహనాలు వెళ్లకుండా పాదచారులు నడవకుండా విగ్రహాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యేలా చేస్తున్నారని తెలిపారు. చర్యలు తీసుకోవాల్సిన మున్సిపాలిటీ అధికారులు కూడా విగ్రహాలు ఏర్పాటు చేసే వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి అమ్మే అనుమతులు నిరాకరించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి పేరిట రాజకీయాలు బేరసారాలు చేయడం సరి కాదని సమాజానికి సూచించారు. వినాయక చవితి వల్ల ప్రజల్లో ఐక్యత రాగం పెరగాలని గ్రామానికి ఒక గణేశుడు పట్టణానికి ఓ గణేశుడు అంటే ఎంతో ఐక్యత కనిపిస్తుందని ఆధ్యాత్మిక సంప్రదాయపద్ధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వినాయక చవితి అంటే ఇతరులకు ఇబ్బందులు సృష్టించే పండుగగా సమాజంలో మిగిలిపోకూడదని వినాయక చవితి అంటే ఒక ఆధ్యాత్మిక సందేశం ప్రజల్లోకి వెళ్లాలని, అన్ని వర్గాలు హర్షించాలని బక్కని నర్సింలు కోరారు. ఈ కార్యక్రమం చేపట్టిన వారు ఆధ్యాత్మిక విచక్షణ కోల్పోకూడదని పదిమందికి ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు..

# టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి

## ప్రీస్కూల్లో అంగన్వాడీలకే అప్పగించాలి

## అంగన్వాడి షాద్ నగర్ ప్రాజెక్టు మహాసభలో నాయకులు డిమాండ్



ఈరోజు సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ షాద్ నగర్ ప్రాజెక్ట్ మహాసభ పెన్షనర్ భవన్ లో నిర్వహించడం జరిగింది సిఐటియు సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎన్ . రాజు , అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమస్యలపై ఎన్నికల ముందు వారి సమస్యలపై సమ్మెబాట పట్టి వారి సమస్యలు పరిష్కరించాలని ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంలో ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు వేతనం. 26000 పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి నూతన భవనాలు లాప్టాప్స్ పని భారం అనేక సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం ఇవ్వడం జరిగింది వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఇప్పటికీ రెండు సంవత్సరాల కాలం గడుస్తోంది ఇకనైనా వెంటనే అంగన్వాడీ టీచర్స్ ఆయన సమస్యలు పరిష్కరించకపోతే మనమందరం మన హక్కుల కోసం ఆందోళన పోరాటాలకి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు **అంగన్వాడి షాద్ నగర్ ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నిక** అధ్యక్షురాలు జయమ్మకార్యదర్శి ఊర్మిళకోశాధికారి శ్రీదేవిఉపాధ్యక్షురాలు అరుణ. జయమ్మ సహాయ కార్యదర్శి సంతోష .జయమ్మకమిటీ సభ్యులు. 20 మంది మొత్తం కమిటీ 27 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు. బి. సాయిబాబా.బి. శ్రీనివాస్ వ్య కా స జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్ హాజరయ్యారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఆన్లైన్‌లో ఉన్నటువంటి ఇబ్బందుల సవరించాలి

## షాద్ నగర్ ఏఎల్ఓ కార్యాలయం ముందు మన కార్మికుల ధర్నా



తెలంగాణ బిల్డింగ్ , కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఏఎల్ఓ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్ రాజు. బీసీ డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్రావు లు మాట్లాడుతూ ఆన్లైన్ లో అన్నీ అప్లికేషన్స్ గానీ, క్లెయిమ్స్, రెన్యూవల్స్ 2009 నుంచి కార్డులు కూడా రినివల్స్ చేయాలి. ఆధార్ లింక్స్ ఎఎల్ త్వరగా చేయాలి. పేరు తప్పుగా పడిన వాటిని ఎఎస్ఓ గారే సరి చేయాలి. చాలానాలో ఫోటోలు రావడం లేదు. ఆన్లైన్ పోర్టర్ రావడం లేదు అనీ ఏఎల్ లకు ఇబ్బందిగా ఉంది. దానిని వెంటనే సరి చేయాలి. దీని వలన క్లెయిమ్స్ నమోదుచేసుకున్న కార్మికులు, కొత్త కార్డులు తీసుకోవాలని అనుకున్న కార్మికులు, రెన్యూవల్స్ చేసుకోవాలని ఆనుకున్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆన్లైన్ కోసం కార్మికులు తమ కాలయాపనతో పాటు వారు రోజువారి కూలీ అర్థిక ఇబ్బందులు ఎదుర్కొటుంన్నారు. ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఏ ఎల్ వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

# పరిగి రోడ్డుకు ప్రగతి కాంతులు..

## విస్తరణ, ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు రూ.5.50 కోట్లు..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన



షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డును అభివృద్ధి చేసేందుకు రూ.5.50 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ కూడలి నుంచి కిషన్ నగర్ రోడ్డు వరకు ఉన్న రహదారి బాగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వాహనాల రద్దీ పెరిగి ఇరకాటంగా మారిందని, అదేవిధంగా లీకేజీలతో, భారీ వాహనాలతో గుంతలు పడి అత్యంత అధ్వానంగా తయారైందని అన్నారు. దీనిని బాగు చేసే నిమిత్తం రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ నిధులను మంజూరు చేసినట్లు వివరించారు. త్వరలోనే రహదారి పనులను ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణకు కూడా వ్యాపారంతో మాట్లాడుతున్నామని అది కూడా త్వరలోనే తేలుస్తామని వెల్లడించారు. పరిగి రోడ్డును పునరుద్ధరించడంతోపాటు మధ్యలో అడుగడుగున ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు

# ప్రకృతి “కలువ” అందాల ఆరబోత

## బాటసారుల మది దోచుకుంటున్న కలువలు


## కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామానికి వెళ్లే రహదారిలో ఎర్ర కలువ అందాలు

## కమలములు నీట బాసిన

## కమలాప్తుని రశ్మి సోకి కమలిన భంగిన్

## తమ తమ నెలవులు దప్పిన

## తమ మిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ..



ఏ వస్తువైనా సరే తమ తమ స్థానములలో ఉన్నప్పుడే వాటి మధ్య స్నేహం సాగుతుంది. ఎపుడైతే ఆ స్థానాలు మారిపోతాయో తమ మిత్రులే శత్రువులుగా మారతారు. కమలము నీటిలో ఉన్నంతవరకే సూర్యకాంతికి వికసిస్తుంది నీటి నుంచి బయటపడిపోతేఆ సూర్యకాంతికే వాడిపోతాయి అనే నీతి పద్యం ద్వారా మానవాళికి ఎంతో హితం చెప్పారు సుమతి శతకకారుడు బద్దెన కవి.. ఇప్పుడు ఈ పద్యం గురించి ఎందుకు చెబుతున్నానంటే.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో మూలమలుపుపై ప్రకృతి కొలనులో విరబూసిన ఎర్రకలువలు సందడి చేస్తున్నాయి. ఈ సమాజానికి ప్రకృతి ఎన్ని అందాలను ఆరబోసి కనులకు విందు చేస్తుందో వేరేగా చెప్పనక్కర్లేదు. ప్రకృతి క్రాంతకు ఎన్నెన్నీ హొయలో వర్ణించడం అసాధ్యమే అవుతుంది. ఎవరు చూడని చోట పదరాని పొదరింటఅన్నట్టు ఎర్ర కలువలు ఇలా ప్రకృతి ముగ్ధ మనోహరంగా విరబోస్తున్నాయి. మన ప్రాంతంలో వీటిని కలువలు తామర అని ఎక్కువగా పిలుస్తుంటాం. తామర పువ్వులు సువాసన కలిగి ఎంతో అందముగా, పెద్దవిగా ఉండడం వలన పూజలలో ఉపయోగిస్తాం. పంచ పుష్పాల్లో తామర ఒకటి. దీన్నే మనం కమలం అంటాం కూడా.దీనికి దీని అందమైన పూరేకుల్లా చాలా పేర్లే ఉన్నాయి. కమలము, తమ్మికంటి, తమ్మికెంపు, అంబుజము, అంభోరుహము, అరవిందము, ఇందీవరము, కంజాతము, కుటపము, కుముదము, జలజము, జలేజాతము, తమ్మి, తామరసము, తోయజము, తోయరుహము, నలినము, నళిని, నాళీకము, నీటిపుట్టువు, నీరజము, నీరుపుట్టువ, నీరేరుహము, పంకజము, పంకరుహము, పద్మము, మబ్బుపూపుట్టువు, రాజీవము, వనజము, వారిజము, శతపత్రము, శృంగము, సరసిజము, సరసీరుహము, సరోజము, సరోజని, సరోరుహము, సహస్రపత్రము, సారంగము, సారసము, సుజలము అనీ తమిళములో తామరై, కన్నడములో తామ రెహువ్వు, హుళకడ్డి, గజకర్ణ అనీ అంటారు. ఈపేర్లు మనం కూడ పెట్టుకుంటాం కదా!చాలా అందమైనదీ, మనస్సును దోచుకునేదీ ఈ పూవు. తామరాకులు గుండ్రంగా, కాడలపై చిన్న చిన్న ముళ్ళతో ఉంటాయి. ఆకుల పైభాగం నీటిలో ఉన్నా తడవక పోడం విశేషం. తామర మొక్కలు ముఖ్యంగా కోస్తా తీర గ్రామాల్లో ఉండే మంచినీటి చెరువుల్లోనూ, ఆలయాల ముందున్న సరస్సుల్లోనూ, పార్కుల్లోని నీటి గుండాల్లోనూ కనిపిస్తాయి. వీటి ఆకుల్లో పూలుకట్టి ఇచ్చేవారు. తామర పువ్వుల్లో తెలుపు, లేత గులాబీ రంగు ఇంకా చాలా రకాలున్నాయి. ముద్ద లేత గులాబీ రంగు తామర పువ్వు భారత దేశ జాతీయ పుష్పం. సీతామాత తొమ్మిదిరకాల పూలతో పార్వతీమాతను పూజించిందని రామాయణంలో చెప్పడం జరిగింది..

# జిల్లాలో యూరియా కొరత లేదు : శివప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి.

## రైతులకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం.

## జిల్లాలో అందుబాటులో 800 మెట్రిక్ టన్నుల యూరియా.

## జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లాలో వ్యవసాయ అవసరాలకు తగినంతగా యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 800 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉన్నందున రైతులు ఎరువుల కొరత గురించి ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ వివరించిన ప్రకారం, యూరియా విక్రయం పూర్తిగా ఎంఆర్పీ ధరలకే జరగాలి. దానికంటే ఎక్కువ ధరకు విక్రయించే డీలర్లపై కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఎరువులు అందుబాటులో పారదర్శకంగా చేరేలా ఆధార్ కార్డు ఆధారంగా విక్రయ విధానం అమలులో ఉన్నదని, అన్ని విక్రయ కేంద్రాలు ఇ ఓపి మిషన్ల ద్వారా విక్రయించాల్సి ఉంటుందని ఆయనతెలిపారు.అలాగే ప్రతి విక్రయ కేంద్రం స్టాక్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందని, ఎరువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకున్నా వెంటనే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ప్రతి రైతు తనకు అవసరమైన యూరియా యూనిట్లు అందుకునేలా ఏర్పాట్లు చేస్తోందని ఆయన అన్నారు. సాగు సీజన్‌లో రైతులు ఎరువుల కొరత వల్ల ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికతో సరఫరా కొనసాగుతుందని శివప్రసాద్ స్పష్టం చేశారు.రైతులు ఎరువుల విషయంలో అపోహలు నమ్మకుండా, ప్రభుత్వ గుర్తింపు పొందిన సేల్స్ పాయింట్ల నుంచే కొనుగోలుచేయాలని,యూరియా నిలువలు స్టాక్ బోర్డుపై ప్రదర్శించాలి.జిల్లాలో ప్రస్తుతం ఎరువుల లభ్యత సమృద్ధిగా ఉందని, రైతులునిస్సంకోచంగా సాగుపనులుకొనసాగించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పునరుద్ఘాటించారు.

# బిజెపి నాయకుల వ్యాఖ్యలను ఖండిరచిన కాంగ్రెస్ నాయకులు





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గంలో జరిగినటువంటి బిజెపి నాయకుల హైడ్రామాను దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండిరచారు. మంగళవారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుని వెళ్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణపై, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రుల్కెనటువంటి రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుల పై అనుచిత వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలు చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ మండల నాయకులకు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనపడుటలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అమలుపరుస్తున్న ఆరు గ్యారెంటీలను చూసి ఓర్వలేక గత పది సంవత్సరాల్లో ఇందిరమ్మ ఇండ్లు కానీ, రేషన్ కార్డులు కానీ మంజూరు చేయలేని గత ప్రభుత్వాలు యూరియా సంక్షోభాన్ని తీసుకువచ్చి వ్యవసాయ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో 8 ఎంపి స్థానాలలో గెలిచినటువంటి బిజెపి నాయకులు రైతులు గోస తీర్చలేక ఇప్పుడేదో రైతులపై సానుభూతి చూపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేసిన రుణమాఫీ, రైతు భరోసా సంక్షేమ పథకాలు బిజెపి నాయకులకు కనపడట్లేదా అని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అట్టి విషయాలను గమనించకుండా ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్, బిజెపి వాక్యాలను ఖండిస్తూ మరల ఇంకెప్పుడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరిచినట్లుగా ప్రవర్తిస్తే తగు చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మండల నాయకులు, మండలపల్లి గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్





**సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి )ఆగస్టు 26** బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకుడు మూల రాజ్ కుమార్ గౌడ్ కు బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులు కన్నీటి వీడ్కోలు పలికారు. రాజ్ కుమార్ గౌడ్ సోమవారం గుండెపోటుతో మరణించారు. కాగా మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని నివాసం నుండి అంతిమయాత్ర ప్రారంభం కాగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రాజ్ కుమార్ గౌడ్ పాడె మోశారు. అంతకుముందు రాజ్ కుమార్ గౌడ్ భౌతికకాయంపై పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రాయదుర్గం లోని గౌడ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

# డాక్టర్ నారాయణ సుబ్బారావు హార్డికర్ 50వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**యాదాద్రి ఆగస్టు 26:** అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ నారాయణ సుబ్బారావు హార్డికర్ 50వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి బోనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో సేవాదళ్ కార్యాలయంలో ఖిల్లా నగర్లో సాయంత్రం 6గంటలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, నాయకత్వంలో రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ డాక్టర్ నారాయణ సుబ్బారావు చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించినారు. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్ మరియు పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట సమయంలో మాజీ ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ వ్యవస్థాపకులు ఎన్ఎస్ హార్డికర్ కలిసి హిందుస్తానీ సేవాదళ్ అనే ఒక సంస్థని ఏర్పాటు చేయడం జరిగాయి.

# "ఫెడరేషన్"లో నియంతృత్వ పోకడల్లేవ్..!



● టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ● ఫెడరేషన్ లో నిబద్ధతగా కష్టపడే వారికే గుర్తింపు ● మన ఐక్యతే వారికి సమాధానం ● ఫెడరేషన్ ఎవరికి భయపడదు ● రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ ఎఫ్ 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం ● టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభ సన్నాహక సమావేశం











**షాద్ నగర్, ఆగస్టు 26:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో ఇలాంటి నియంతృత్వ పోకడలు లేవని, జర్నలిస్టుల ఐక్యతనే సంఘం బలం బలగమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి వద్ద పావని ఫామ్ హౌజ్ లో రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫెడరేషన్ మూడవ మహాసభల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రఘు రాజశేఖర్ లు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, ఎం. సైదులు ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుండి ఫెడరేషన్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు గణేష్, శ్రీనివాసాచారి, చంద్రశేఖర్, సురేష్, ఎండి ఖాజా పాషా (కేపీ) జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు పలువురు నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు ఇతర జర్నలిస్టులు తమ అభిప్రాయాలను సద దృష్టికి తెచ్చారు. అనంతరం ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. వచ్చే నెల త్వరలోనే నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ బలోపేతం చేద్దామంటూ జర్నలిస్టులను కోరారు. జర్నలిస్ట్ హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. నియంతృత్వ ధోరణి పోకడలకు టిడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పటికీ దూరంగా ఉంటుందన్నారు. నిబద్ధతతో పనిచేసే వారికి సంఘంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. జర్నలిస్టుల అభీష్టం మేరకే కమిటీల ఎన్నిక ఉంటుందని గుత్తాధిపత్యం, ఇతర రికమండేషన్లు చెల్లవని చెప్పారు. పనిచేసే వారికి పదవులు లభిస్తాయని సంఘం వారికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఇతర సంఘాలలో ఇలాంటివి చాలా అరుదని అన్నారు. ఇష్ట రాజ్యాంగ ఏకచత్రాధిపత్యంతో సొంత నిర్ణయాలు చలామణి అవుతాయని కానీ ఫెడరేషన్ మాత్రం ఒక నిజాయితీ నిబద్ధత కలిగి ఉంటుందని గుర్తు చేశారు. ఫెడరేషన్ గత కొద్ది కాలంలో పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘాల నుండి వలసలు పెరిగాయని జర్నలిస్టులు నిబద్ధత కలిగిన ఫెడరేషన్ సంఘానికి మద్దతుగా వస్తున్నారని ఇది ఎంతో శుభ పరిణామం అని బసవ పున్నయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు ఏ ప్రాంతంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీకి అభ్యంతరం లేదని జర్నలిస్టుల అభిప్రాయమే రాష్ట్ర కమిటీ అభిప్రాయం అని స్పష్టం చేశారు. సంఘంలోని జర్నలిస్టుల్లో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఇతర సంఘాల నాయకులు కుట్ర పన్నుతున్నారని వారి బారిన పడకూడదని సూచించారు. కనివిని ఎరుగని రీతిలో ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలు జరగాలన్నదే తమఅభిమతం అని తెలిపారు.

**రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ తడాఖా చూపిస్తాం - ఎం. సైదులు**

రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో తమ సంఘం తడాఖాను చూపిస్తామని రంగారెడ్డి జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎం సైదులు ధీమా వ్యక్తం చేశారు. సన్నాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ కోసం వివిధ విభాగాల సన్నాహక కమిటీలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్యతో కలిసి ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో అనేక నియోజకవర్గాల్లో ఫెడరేషన్ ఎంతో బలపడుతుందని జిల్లాలో దాదాపు 400కు పైగా జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవడం శుభపరిణామం ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ సూచనలు సలహాలు మద్దతు ఎంతో అండగా నిలిచిందన్నారు. మహాసభలను విజయవంతం చేయడం కోసం ప్రతి జర్నలిస్టు బాధ్యత తీసుకోవాలని సూచించారు. చిన్న పెద్ద నాయకులు కార్యకర్తలు అనే భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యతతో మహాసభలను విజయవంతం చేయాలని సైదులు సూచించారు.

**జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీ**

రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీనీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ప్రకటించారు. ఇందులో అనేక విభాగాలకు సంబంధించిన కమిటీలను నిర్ణయించారు. ఆహ్వాన కమిటీ, ప్రచార కమిటీ, సభా ప్రాంగణ కమిటీ, భోజనాల నిర్వహణ కమిటీలతో పాటు మరికొన్ని కమిటీలను వారు ప్రకటించారు. ఇందులో ప్రధానంగా ఆహ్వాన కమిటీలో టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మన్ గా చిలీవేరు సురేష్, అధ్యక్షులుగా వి. రఘుపతి, కార్యదర్శిగా శ్రీనివాసాచారి, కోశాధికారిగా నోముల శ్రీశైలం, ఉపాధ్యక్షులు శేరిబాయి గణేష్, లక్కాకుల రమేష్ కుమార్, యాదగిరి, ఆంజనేయులు, నరసింహారెడ్డి, సిహెచ్ రాజు, సురేందర్, డి. శంకర్, సహాయ కార్యదర్శిగా ఎం. సైదులు, జోగు శ్రీనివాస్, ఎస్. చంద్రశేఖర్, మిద్దెల సత్యనారాయణ, నరేష్, జగన్, నరసింహ, రఘునందన్, ఈసీ మెంబర్లుగా వివిధ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు. గౌరవ అధ్యక్షులుగా బి. దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా జిల్లా మహాసభ నిర్వహణ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సమన్వయ కమిటీ, ప్రచార కమిటీ, జర్నలిస్టుల సమీకరణ తదితర కమిటీల తోపాటు 60 మందితో వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

---

## మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన సిఐ నాగరాజు



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట :** వినాయకచవితి పురస్కరించుకొని భక్తులకు ఉచితంగా ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాలను సిఐ నాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంగళవారం అశ్వారావుపేట పట్టణంలోని వెంకట సత్యసాయి పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో జరిగిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీలో సిఐ పాల్గొన్నారు. ప్రారంభించిన ఆయన విద్యార్థులకు, గ్రామస్థులకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మట్టి గణనాధులను ప్రతీ ఒక్కరూ పూజించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిర్రం వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, బంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**గంగాధర ఆగస్టు 26 :**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జనహితయాత్రతో చొప్పదండి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా యాత్ర విజయవంతం కావడానికి పకడ్బందీగా ప్లాన్ చేశారని ఎమ్మెల్యే ని కొని ఆడారు. జనహిత యాత్ర విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, గణపతిని అందజేసి అభినందించారు.

# ప్రేమకు ప్రతిరూపం... దీనుల దేవత మదర్ థెరీసా



**సేవకు మారుపేరు, ప్రేమకు ప్రతిరూపం మదర్ థెరీసా**

**సాక్షాత్తు మదర్ థెరిసా రూపాని ప్రతిబింబించిన విద్యార్థినిలు**

**మదర్ థెరీసా 115 వ జన్మదిన వేడుకలు నిర్వహించిన సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం**

**విద్యార్థిని విద్యార్థులతో కలిసి మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసిన పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 తెలుగు వెలుగు:**మదర్ థెరిసాను ప్రపంచం మొత్తం విశ్వమాత గా భావిస్తారని సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి అన్నారు. మంగళవారం నాడు దీనుల దేవత ప్రేమకు ప్రతిరూపమైన నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరిసా 115 వ జన్మదిన వేడుకలను సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలో విద్యార్థినీ విద్యార్థుల పాఠశాల యాజమాన్యం సమక్షంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి మాట్లాడుతూ శాంతి,సహనం, ప్రేమకు ప్రతిరూపం మదర్ థెరిసా అని ఉషారాణి అన్నారు. మదర్ థెరిసా దీనుల పాలిట దేవతగా నిలిచారని ఉషారాణి మదర్ థెరిసాను కొనియాడారు. జాతి, వైశ్యామ్యాలు లేకుండా దీనులకు అండగా నిలిచిన మాతృమూర్తి అని ఆమె అన్నారు. మనుషులలోనే దేవుడిని చూసిన వ్యక్తి మదర్ థెరిసా అని ఉషారాణి అన్నారు. నిస్సహాయులకు నిరంతరం సహాయం అందించి విశ్వమాతగా నిలిచారని, ఆమె సేవలు చిరస్మరణీయమని ఉషారాణి అన్నారు. దేవుళ్లను పూజిస్తారు కొలుస్తారు కానీ వారి కళ్ళ ముందు బాధపడే అభాగ్యులు, నిరాశ్రయులు, అనాధలు, జబ్బుతో ఉన్న వారిని గురించి పట్టించుకునే వారు చాలా తక్కువగా ఉంటారని ఉషారాణి అన్నారు. ఆధ్యాత్మికత మనకు ఆత్మే పరమాత్మ అని బోధిస్తుందని భక్తితో కొలిచే భగవంతుడిని అంతట చూడగలగాలి అన్నారు. మానవసేవే మాధవ సేవ అని , సాటివారికి సహాయపడి మానవత్వం కలవారుగా నిరూపించుకున్న వారే మహనీయులవుతారని ఆమె అన్నారు. అలాంటి మహనీయుల జాబితాలలో ఒక గొప్ప స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి మదర్ థెరిసా అన్నారు. అభాగ్యుల సేవే తన లక్ష్యమని, దీనులకు సేవ చేయాలని తన సొంత నేలను వదిలి వచ్చిందని మదర్ థెరిసా ను కొనియాడారు. కాటన్ చీర కట్టి భారతీయ పౌరసత్వం స్వీకరించి మురికి వాడలో ప్రవేశించి మోతీ జిల్ లో ఒక పాఠశాలను స్థాపించిందని ఉషారాణి తెలిపారు. నిరాశ్రయులు, కుంటివారు, కుష్టివారు, ప్రేమించబడని వారు, సమాజం నిరాకరించబడిన వారు, భారమైన వారు మొదలైన వారిందరిని జాగ్రత్తగా చూసుకోవడమే ఆమె కర్తవ్యం గా భావించిందని ఉషారాణి తెలిపారు. కుష్టి వ్యాధిగ్రస్తులకు శాంతినగర్ అనే పేరుతో ధర్మశాలను ప్రారంభించారని ఆమె తెలిపారు. కుష్టి వ్యాధిగ్రస్తులకు, అనాధ పిల్లలకు, సేవలందించినందుకు గాను ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో మదర్ తెరిసా ఐదో స్థానంలో నిలిచారన్నారు. నేటి సమాజం మదర్ థెరిసా నుండి సేవా దృక్పథం అలవర్చుకొని ముందుకు సాగాలని, అంతేకానీ ప్రచారాలు, ప్రశంసల కోసం చేసే పనులను పుణ్య కార్యాలు అనిపించుకోవాలని ఉషారాణి అన్నారు. ఏ చిన్న సేవ అయినా నిస్వార్థంగా చేయడం చాలా ముఖ్యమని ఉషారాణి తెలిపారు. నేడు మదర్ థెరిసా జన్మదిన సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు మదర్ థెరిసాలా చక్కగా తయారై చూపరులను ఆకట్టుకున్నారు. అంతేకాక మదర్ థెరిసా చేసిన సేవలను విద్యార్థినిలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నేటి సమాజం నిస్వార్థం లేని సేవతో ముందుకు సాగాలని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడదాం

## వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 26 తెలుగు వెలుగు :మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రామ్ మందిరం దగ్గర ఏర్పాటు చేసిన గణపతి మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంజుల రమేష్ మాట్లాడుతూ పూర్వం మన పెద్దలు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే పూజించవలని గుర్తు చేశారు. కానీ ఈమధ్య కెమికల్స్ తో తయారు చేసిన రంగు విగ్రహాలను నిమజ్జనం చేయడం కారణంగా జల కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. కావున వికారాబాద్ పట్టణ ప్రజలు బాధ్యతగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాలే లక్ష్మణ్ గుప్తా, కార్యదర్శి యాప్మి సునీల్, వైస్ ప్రెసిడెంట్ రఘునందన్, కోశాధికారి దోమ శ్రీకాంత్, అదనపు కార్యదర్శి మ్యాడమ్ వేణుగోపాల్, మహిళా సంఘం అధ్యక్షురాలు మ్యాడమ్ లక్ష్మి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, పెండ్యాల రవికుమార్, చింతలూరు శ్రీనివాస్,సతీష్, విక్రమ్, బాదం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతి తల్లి తండ్రులను పరామర్శించిన నవాబు పేట మండల అంబేడ్కర్ సంఘం, మాలసంఘం రాష్ట్ర కార్యదర్శి,ఎం ఆర్ పీ స్ కులసంఘాల నాయకులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 26 తెలుగు వెలుగు :వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన (కులం)బిసి యాదవుల సంఘానికి చెందిన స్వాతి అమ్మాయిని అదే గ్రామానికి చెందిన (ఓసి )రెడ్డి కులానికి చెందినమహేందర్ రెడ్డి గత 2.. సంవత్సర క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి చేసుకున్న వెంటనే గ్రామము వదిలి హైదరాబాదులో స్థిరంగా ఉన్నారు. గత సంవత్సరం నుండి స్వాతిని ఇబ్బందులకు గురిచేస్తూ గత మూడు రోజుల క్రితం అమ్మాయిని హతమార్చాడు ఈ సంఘటన తెలంగాణ రాష్ట్రమంతా మారుమ్రోగుతున్నది. ఇది జరిగిన సంఘటనను వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దివిటీ ఆనందం, రాష్ట్ర మాల సంఘం కార్యదర్శి శివరాజ్, వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి రత్నం, నవాబుపేట్ మండల ఎంఆర్పి ప్రధాన కార్యదర్శి జాన్, మాల సంగం మండలం ప్రధాన కార్యదర్శి కావాలి శ్యామ్, నారెగూడా మాజీ సర్పంచ్ పర్వయ్య, మాణిక్యంలు కలిసి కామారెడ్డి గూడా గ్రామానికి వెళ్లి స్వాతి తల్లిదండ్రులను పరామర్శించారు.

# వానలో నడుస్తూ, చలికి వణుకుతూ.. యూరియా బస్తా కోసం రైతుల క్యూ లైన్

- దోర్నకల్ ఎమ్మెల్యే స్పందించాలి.. రైతుల ఆందోళన




నర్సింహులపేట ఆగస్టు 26: కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు తప్పడం లేదు. తెల్లారితే బుక్కెడంత తిని.. సద్దికట్టుకుని పొలంబాట పట్టే రైతన్న.. తిండి, నిద్ర మానుకుని సొసైటీ ఆఫీసుల వద్ద యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తున్నది. నాట్లేసి నెలదాటినా యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తున్నారు. సరిపడా స్టాక్ లేదని అధికారులు చేతులెత్తేయడంతో పంటపై రంది పెట్టుకున్నరు. అదును దాటితే పొలం ఆగమైతదని ఆందోళన చెందుతున్నారు. పంటను కాపాడుకోవాలనే ఆరాటంతో.మంగళవారం నర్సింహులపేటలో తెల్లవారుజాము నుండే సంఘం కార్యాలయానికి వెళ్లి.. యూరియా కోసం బిక్కు బిక్కు మంటూ రైతులు ఎదురుచూస్తున్నారు.తుఫాన్ కారణంగా వర్షం కురుస్తుండడంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చలిలో వణుకుతూ క్యూ లైన్లో నిల్చున్నారు. ఒక దశలో రైతులు అధికారులను పిఎసిఎస్ కార్యాలయం గేటు వద్ద అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు పాలనలో ఇంత నిర్లక్ష్యమా.కంటిమీద కునుకు లేకుండా పోయిందని కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో కర్షకులు నిప్పులు మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి సుమారు రైతులు 1000 మంది వస్తే కేవలం ఒక యూరియా లోడ్ 330 బస్తాలు వస్తే . ఒక రైతుకు ఒక బస్తా ఇస్తే ఎలా వ్యవసాయం చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ స్పందించి మండల కేంద్రానికి యూరియా సప్లై చేయాలని మండల రైతులు కోరుతున్నారు

# గం గణపతి – పర్యావరణ అధిపతి




కడప ఆగస్టు 26:- వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి వినాయకులనే వాడాలని కందుల విద్యా సంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ విభాగం మరియు సివిల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ హితం కోరుతూ ప్రతీ ఒక్క కుటుంబం ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సకల శుభాలు చేకూరాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ క్యూ ఏ సీ డీన్ డాక్టర్ విజయ కిషోర్, సివిల్ డిపార్ట్మెంట్ హెచ్ ఒ డీ డాక్టర్ జీ. చెన్న కేశవ రెడ్డి, ఈవెంట్ కోఆర్డినేటర్ పి.సురేష్ ప్రవీణ్, డిపార్ట్మెంట్ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ విశ్వనాథ్, అధ్యాపకులు విద్యార్థులు.పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య పాత్ర పోషించిన విద్యార్థులు అభినందించడం జరిగింది.

# అనంతలో సెప్టెంబర్ 6న సూపర్ సెక్స్ సూపర్ హిట్ సభ

- సభాస్థలి కోసం స్థలాన్వేషణ



ఉరవకొండ ఆగస్టు 26:- అనంతలో సెప్టెంబర్ 6న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా రాప్తాడు మండలంలోని గంగులకుంట గ్రామం వద్ద మరియు రాప్తాడులో ఆటోనగర్ వద్ద ఉన్న స్థలాలను పయ్యావుల కేశవ్ అధికారులతో కలిసి సభాస్థలి ఏర్పాటు కోసం అనువైనా స్థలాలను అన్వేషించారు. తదానుగుణంగా బ్లూప్రింట్ ఏర్పాటు చేశారు.

# అగాపే ఆశ్రమంలో మదర్ తెరిసా జయంతి



యాడికి ఆగస్టు 26:- యాడికి మండలం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మదర్ తెరిసా 115వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఫౌండర్ ప్రసాద్ మాట్లాడుతూ మదర్ తెరిసా గారు పుట్టి 115 సంవత్సరాలు పూర్తయినది. అయినప్పటికీ ఆమె ఇతరుల పట్ల చేసిన సేవ ఈనాటికి మరువలేము. అంతటి దయ, జాలి,కరుణ, ప్రేమాభిమానం ఉన్నటువంటి వ్యక్తి మదర్ తెరిసా గారి 115వ జయంతిని మేము ఆశ్రమంలో జ్ఞాపకం చేసుకోవడం మాకు ఆనందకరం. మదర్ తెరిసా ఎప్పుడూ ఒక మాట అంటుండేవారు ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని, ఆ మాట అనడమే కాకుండా ఇతరులకు ఆమె సహాయము చేసి చూపించేవారు. ఇందు నిమిత్తమై మేము ఆశ్రమంలో ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఆశ్రమంలోని నిరాశ్రయులకు మిఠాయిలు పంచడం జరిగింది.

# ఎరువుల దుకాణాలు, గోడౌన్‌లను ఆకస్మికంగా తనిఖీలు

నంద్యాల ఆగస్టు 26: నంద్యాల పట్టణం లోని ఎరువుల దుకాణాలు మరియు గోడౌన్ లను జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా ఆదేశాల మేరకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ విశ్వనాథ్ , మరియు తాలుక సీఐ ఈశ్వరయ్య ,నంద్యాల తహసీల్దార్ శ్రీనివాసులు మరియు నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారుఈ తనిఖీలో భాగంగా సాయి రామ్ గోడౌన్ లో ఎరువుల నిల్వలు పరిశీలించడం జరిగింది. అదేవిధంగా నూనెపల్లి యందలి మురళీ కృష్ణ ఫర్టిలైజర్స్ మరియు లక్ష్మి వెంకటేశ్వర పద్మావతి ట్రేడర్స్ నందు యూరియా మరియు ఇతర నిల్వలను పరిశీలించడం జరిగింది.

# బాల్యవివాహాలను నిరోధించడం మనందరి బాధ్యత




పత్తికొండ ఆగస్టు 26:- బాలికలకు యుక్త వయసు రాకముందే బాల్యవివాహాలు చేయరాదని, అలాగే చిన్న వయసులో గర్భం దాలిస్తే వచ్చే సమస్యలను అరికట్టాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి జ్యోత్స్నాదేవి అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండ బేడ బుడగ జంగాల కాలనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆదేశానుసారం బాల్యవివాహాల నిరోధం చిన్న వయసులో గర్భం వల్ల తలెత్తే సమస్యలపై నావిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ నల్సా( గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం, 2015,నల్సా (సంచార్-అట్టడుగు వర్గాలకు చెందిన, బలహీన వర్గాలకు చెందిన సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం)పథకం, 2025, నల్సా (ఆశా-పిల్లల కోసం పిల్లల-స్నేహపూర్వక చట్టపరమైన సేవలు-బాల్య వివాహాలను నిర్మూలించడం-2025 , నల్సా (జాగృతి – గ్రాస్ రూట్స్ సమాచారం మరియు పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025 లను వివరించారు. ఉచిత న్యాయ సహాయము, విద్యాహక్కు, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ – 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించి వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు. బాల్యవివాహాలు చిన్నవయసులో గర్భం దాల్చే విషయాలపై ఐసిడిఎస్ సిడిపిఓ లలిత, సూపర్వైజర్ త్రివేణీ భాయ్, ప్యానల్ న్యాయవాది సూరజ్ నబి, పార లీగల్ వాలంటరీ కేకే సుంకన్న, కాలనీ పెద్దలు లింగన్న, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంత సభ సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేయాలి

- 37 ఏళ్లు పార్టీలో ప్రశాంతంగా ఉన్నాం. మూడేళ్లకే పదవుల కోసం ఆరాటం: మంత్రి పయ్యావుల కేశవ్



ఉరవకొండ ఆగస్టు 26:- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో బాటుఅమరనాథ్ రెడ్డి, ముప్పై ఏళ్ళు పార్టీలో ఉన్నా ప్రశాంతంగా ఉన్నామని కొందరు మూడేళ్ల క్రితం వచ్చిన వాళ్ళు అప్పుడే పదవుల కోసం ఆరాట పడుతున్నారని ఉరవకొండ శాసనసభ్యులు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. అనంతనగరంలో ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పార్టీని, ప్రభుత్వాన్ని నడిపే విషయంలో నిరంతరం తపనపడుతున్నారని పేర్కొన్నారు.భవిష్యత్తులో పార్టీ విజయవంతం కావడానికి అధినేత ఆలోచన చేస్తున్నారని తెలిపారు. జిల్లా రూపురేఖలు మూడేళ్లలో మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రాధాన్యత క్రమం లో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.సూపర్ సిక్స్, సూపర్ హిట్ పేరుతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అనంత లో సభ నిర్వహిస్తున్నామని తెలిపారు వచ్చే నెల 6న జరిగే సభను అందరూ సమిష్టిగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కడప లో మహానాడు ఘనంగా నిర్వహించామని, అదే రెట్టింపు ఉత్సాహంతోఅనంత లో సూపర్ సిక్స్- సూపర్ హిట్ కార్యక్రమం నిర్వహించాలని సీఎం తెలిపారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు..

# అర్హులందరికీ సామాజిక పెన్షన్లు ఇవ్వాలి: వై.సి.పి.

యాడికి ,ఆగస్టు 26 :- యాడికి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో యాడికి ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని కోరుతూ అలాగే ఎన్నో సంవత్సరాల నుంచి అర్హత ఉండి పింఛన్లు పొందుతున్న కొంత మంది వికలాంగులకు పెన్షన్ అర్హత లేదంటూ పింఛన్లు తొలగించడం చాలా బాధాకరమని పెన్షన్ పై ఆధారపడి బతికే వికలాంగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు మేము ఎలా బతకాలి అని కన్నీరు మున్నీరు అవుతున్నారు కావున ప్రభుత్వ అధికారులు మంచి మనసుతో ఒకటికి రెండుసార్లు వారి అర్హతను పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ ఈవో, నాగేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అటు చెయ్యని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అధికారులకు విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు ఉపేంద్ర గౌడ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడిపత్రి నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు శివ ప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చందన వెంకటరామిరెడ్డి, మనోహార్ రెడ్డి, రామాంజనేయులు,



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 27 ఆగస్టు 2025



## మట్టి గణపతే మహా గణపతి




**రామాపురం ఆగస్టు 26:-** మట్టి గణపతే మహా గణపతి అని జీవ వైవిధ్య అవార్డు గ్రహీత మోపూరి శ్రీనాథ్ రెడ్డి అన్నారు వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు లో భాగంగా జీవ వైవిధ్య అవార్డు గ్రహీత మోపూరి విశ్వనాథ్ రెడ్డి గత 4 సం"గా తన సొంత మండలములో తన వంతుగా ఈ సం"కూడా మట్టి గణపతిని భక్తులకు వితరణ చేశారు రసాయనాల ద్వారా తయారుచేసిన గణపతిని పూజించడం వలన పర్యావరణం దెబ్బతినడమే కాకుండా వివిధ రకాల వ్యాధులు కూడా సంక్రమిస్తాయి అని అందువలన ప్రతీ ఒక్కరూ ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు ప్రకృతి సమతుల్యతను కాపాడాలని గణపతి భక్తులకు విన్నవించారు, తదుపరి ప్రజలకు ఆ దేవదేవుడైన విఘ్ననాథుడు పాడి పంటలను ఆయురారోగ్యాలను అందించాలనీ దేవదేవుని కోరారు ఈ కార్యక్రమంలో భక్తులు రామాపురం మండలం తెలుగుదేశం యువ నాయకుడు అంజనారెడ్డి, మాధవి, సూరం శివారెడ్డి, అయోధ్య పురం పట్టాభి రెడ్డి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు పార్టీ అండగా ఉంటుంది





**పత్తికొండ, ఆగస్టు 26:-** తెలుగుదేశం పార్టీని నమ్ముకొని సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండ టిడిపి కార్యాలయంలో జనవరిలో రాయల చెరువు సమీపాన కృష్ణ పాడు రైల్వే స్టేషన్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో, తుగ్గలి మండలం చేన్నంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ చౌదరి భార్య సుమలత యాక్సిడెంట్లో మరణించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్నందున వారికి పార్టీ నుండి 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చింది. ఇందుకు సంబంధించి పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ప్రైమరీ స్కూలు మరియు హై స్కూలుకు కంప్యూటర్,ప్రింటర్,సౌండ్ సిస్టం పూర్వ విద్యార్థి వితరణ



**తొండూరు ఆగస్టు 26:-** అగడూరు మోడల్ ప్రాథమిక పాఠశాలకు విద్యా సదుపాయాలు మెరుగు పరిచే ఉద్దేశంతో అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి అలవలపాటి బ్రహ్మం రెడ్డి కంప్యూటర్, ప్రింటర్,సౌండ్ సిస్టమ్ మరియు అగడూరు హై స్కూలుకు దాదాపు 20 వేల రూపాయల విలువ చేసే సైన్స్ మెటీరియల్ విరాళంగా అందజేశారు . అమెరికాలో స్థిరపడిన బ్రహ్మం రెడ్డి తన సొంత ఊరు ఋణం తీర్చుకోవలనే సంకల్పంతో తన వంతు పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొని ఆయనకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలయజేస్తూ , ఈ విరాళం విద్యార్థుల అభ్యాసం , ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన పెంచడంలో ఎంతో మేలు చేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి మరియు మాథ్స్ టీచర్ రాజా మరియు ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ , ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఒకటో తారీకు ముందే నిత్యవసర సరుకుల పంపిణీ



**పత్తికొండ ఆగస్టు 26:-** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 65 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఇళ్ల వద్దకే రేషన్ సరుకుల అందజేత కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆర్డీవో భరత్ నాయక్ తెలిపారు. మంగళవారం కర్నూలు జిల్లా మద్దికేర లో 26వ తేదీకే వారం రోజుల ముందే రేషన్ సరుకులను వృద్ధులకు మండల తాసిల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి వారి ఇండ్ల వద్దకు వెళ్లి అందజేశారు. రేషన్ షాపుల వద్ద వేచి ఉండకుండా, ఇబ్బంది పడకుండా ఈ సరుకులు వారికి వారం రోజులు ముందే అందిస్తామని ఆర్డీవో తెలిపారు. కార్యక్రమంలో మద్దికేర మండల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజానీకానికి తహశీల్దార్ సబ్ ఇన్స్పెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు



**బొమ్మనహాల్ ఆగస్టు 26:-**వినాయక చవితి వేడుకలలో భాగంగా పందిళ్లు.మంటపాలు ఏర్పాటు.గణేష్ ప్రతిమల తరలింపు.ప్రతిష్ట మరియు వేడుకల నిర్వహణ సందర్భంగా ఉత్సవ కమిటీల నిర్వాహకులు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలని.తెలియజేస్తూ మండల తహశీల్దార్ మునివేలు. సబ్ ఇన్స్పెక్టర్.నబిరసూల్.వారు బొమ్మనహాల్ మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు. తెలియజేశారు.ఈ పండుగ వేళ యువకులు అందరూ తప్పక పాటించాల్సిన బాధ్యత ఎతైన ఉందని తెలియజేస్తూ,వినాయక చవితి వేడుకలు ఇంటిల్లిపాది అందరూ సంతోషంగా జరుపుకుందాం తెలియజేశారు.

## దిక్కు తోచక వైసిపి నాయకులు విమర్శలు

### టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి




**కడప ఆగస్టు 26:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్ని అమలు చేస్తుండగా వైసిపి నేతలు దిక్కుతోచక చేస్తున్న విమర్శలను ఖండిస్తున్నామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ద్వారకా నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను పారదర్శకంగాతెలిపారు భర్తీ చేస్తున్నామని తెలిపారు. వైసిపి హయాంలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేనే విషయాన్ని ఆ పార్టీ నేతలు గుర్తించుకోవాలన్నారు. ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి రెండు, మూడురోజుల్లో అభ్యర్థులకు నియామక పత్రాలు అందరూ ఉన్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యా విధానంలో సమూల మార్పులు చేసి సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. విద్యకు సంబంధించిన నూతన ఒరవడిని తీసుకువచ్చిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి హెూదాలో గతంతోపాటు ప్రస్తుత పాలనలో 1,96,619 డీఎస్సీ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఇక పెన్షన్లు రూ. 4, 6, 10, 15 వేలు చొప్పున పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు, స్త్రీ శక్తి పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పేరిట ఒకేసారి రూ.900 కోట్లు 67 లక్షల మందికి అందజేసినట్లు పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం పట్ల వైసిపి నేతల వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. వైసిపి నేతలకు రిజర్వాయర్లకు నీళ్ల రావడం కూడా ఇష్టం లేదని అర్థమవుతోందన్నారు. ప్రభుత్వం చేసే తప్పును ఎత్తిచూపకుండా నిరాధరణలు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు. అలాగే వినాయక చవితి పండుగ నిర్వహణలో పోలీసులు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని ఇప్పటికే స్పష్టం చేశామన్నారు. వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు శాంతిభద్రతలకు ఇబ్బందులు లేకుండా ఆనందంగా పండుగను నిర్వహించుకోవాలని కోరారు. సమావేశంలో కార్పొరేటర్ సుబ్బారెడ్డి, పాలకొండ్రాయుడు దేవస్థానం చైర్మన్ రెడ్డయ్య, టిడిపి నగర ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుమలేష్ పాల్గొన్నారు.

## ఉపాధి వనరుల ఖిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





**కడప, (చెన్నూరు), ఆగస్టు 26 :-** జిల్లాలో ప్రధాన ఉపాధి వనరుల ఖిల్లాగా కొప్పర్తి ఏపీఐఐసీ మెగా ఇండస్ట్రియల్ హబ్ వెలుగొందుతోం దని, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కొరత లేదని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు.మంగళవారం కొప్పర్తి లోని దాదాపు 600 ఎకరాల్లో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ తోకలిసి పరిశీలించారు.సెప్టెంబర్ 2న రాష్ట్ర విద్యాశాఖ, ఐటి శాఖామంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగాకొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులో నూతనంగా నిర్మించిన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ ను అలాగేనూతనంగా ఏర్పాటైన "టెక్నో డోమ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్", రెడీమేడ్ సూట్స్ తయారు చేసే "టెక్సానా ఇండియా ప్రయివేటు లిమిటెడ్" పరిశ్రమల్లో ప్రొడక్షన్ ను మంత్రిచే ప్రారంభోత్సవం చేయించే యోచనలో జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా అధునాతన సదుపాయాలతో నిర్మితమైన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ తోపాటు ఆయా పరిశ్రమల యూనిట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మంత్రిచే ప్రారంభోత్సవం చేయడానికి తగిన ఏర్పాట్లపై ఎమ్మెల్యేతో కలిసి సంబందిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా అక్కడ అవసరమైన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీతో చర్చించారు.ఈ సందర్భంగా మెగా ఇండస్ట్రియల్ పార్కులో నిర్వహణలో ఉన్న ఎల్ఈడి మానిటర్ల ఉత్పత్తి కంపెనీ "టెక్నో డోమ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్", రెడీమేడ్ సూట్స్ తయారు చేసే "టెక్సానా ఇండియా ప్రయివేటు లిమిటెడ్" పరిశ్రమలను అక్కడి ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ తయారువుతున్న ఎల్ఈడి మానిటర్లు, రెడీమేడ్ సూట్ ల నాణ్యతతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇస్తూ ఇక్కడ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, సదుపాయలకు సంబందించి ఎలాంటి అవసరాలు వున్నా తమకు తెలియజేయాల న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మంచి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆ దిశగా కొప్పర్తి పారిశ్రామిక వాడను రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషిచేస్తోందన్నారు. అందులో భాగంగంగానే.కొప్పర్తి పారిశ్రామిక వాడలో జిల్లాకే తలమానికంగా "ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)" క్లస్టర్ లో పరిశ్రమలు రూపు దిద్దుకుంటున్నాయన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన కంపెనీలు కొప్పర్తి పారిశ్రామిక వాడలో రూపుదిద్దుకుంటున్నాయని దీంతో జిల్లా యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు, కాంట్రాక్టర్లకు, పెట్టుబడిదారులకు మంచి అవకాశాలు పెరగనున్నా యని భవిష్యత్తులో జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధిలోకి రానుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపి ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, సికే దిన్నె తహసీల్దార్ నాగేశ్వరరావు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం అభివృద్ధికి శ్రీకారం



**మార్కాపురం ఆగస్టు 26:-** శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం యొక్క చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బీసీ భవన్ లో జరిగినటువంటి సమావేశంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఎలక్షన్ బాబు ఆలయ సందర్శన చేసి కాటమరాజు ముందే ఆలయం వద్ద సుమారు పది లక్షల రూపాయలతో 30 స్తంభాల తో విద్యుత్ దీపాల ఏర్పాటు చేయడమే కాక, సుమారు 18 లక్షల రూపాయలతో ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయం లేని విషయాన్ని కూడా ఇన్చార్జి దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి కి రికమండేషన్ లెటర్ ఇచ్చినారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ఒంగోలు పార్లమెంటు సభ్యుల వారిని వ్యక్తిగతంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించి ఆలయం వద్ద ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంతోపాటు ప్రతి గురువారం ఆదివారం రోజుల్లో సుమారు 500 మంది భక్తులు ఆలయ సందర్శన చేసుకుంటున్న విషయాన్ని చెప్పి, తిరుణాల సందర్భంగా సుమారుగా 1,50,000 మంది భక్తులు ఆలయానికి విచ్చేయుచున్న విషయాన్ని కూడా తెలియపరచడమైనది. వస్తున్నటువంటి భక్తులకు త్రాగునీటికి తీవ్రమైనటువంటి అసౌకర్యం ఉన్న విషయాన్ని ఎంపి దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు తక్షణమే స్పందించి ఆరు లక్షల రూపాయలు కేటాయిస్తూ శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మరియు ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయడం కోసం కేంద్ర గ్రామీణ మరియు టెలికం శాఖ మంత్రి గుంటూరు పార్లమెంట్లు సభ్యులు అయినటువంటి పెమ్మసాని చంద్రశేఖర్ కి లేఖను రాయడం జరిగింది. అటు పిమట జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ సహకారంతో ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు రాజ్యసభ సభ్యులుగా ఉన్నటువంటి ప్రముఖ పారిశ్రామికవేత్త యాదవ ఉన్నతి కోసం తన వంతు సహకారాన్ని అనునిత్యం అందిస్తున్నటువంటి బీద మస్తాన్ రావు యాదవ్ ని కూడా కలిసి ఆలయం వద్ద ఏర్పాటు చేయవలసినటువంటి ఇంటర్నెట్ సౌకర్యం గురించి మరియు సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయవలసినటువంటి పరిస్థితుల గురించి వివరించడం జరిగింది. అందుకు స్పందించినటువంటి బీదా మస్తాన్ రావు యాదవ్ ఎంపీ రాజ్యసభ తాను వీలు చూసుకుని ఆలయం సందర్శనకు వస్తానని అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకుని తనవంతుగా చేయగలిగినంత సహకారం ఆలయానికి అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కేంద్రమంత్రి టెలికాం శాఖ పెమ్మసాని చంద్రశేఖర్ తో మాట్లాడి త్వరితగతిన ఇంటర్నెట్ సదుపాయం కోసం ప్రయత్నం చేపిస్తానని తెలియజేశారు. మరియు 24వ తేదీ ఆగస్టు నెలలో ఆలయ పరిసరాలు మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అటువంటి సంకల్పంతో కమిటీలో గతంలో తీసుకున్నటువంటి నిర్ణయానికి అనుకూలంగా విజయవాడ నుంచి సీసీ కెమెరాల డిస్ట్రిబ్యూటర్ను పిలిపించి ఆలయ సందర్శనకు వెళ్లినటువంటి ఆలయ కమిటీ చైర్మన్ ప్రధాన కార్యదర్శి మరికొందరు సభ్యులు వారికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసినటువంటి ప్రాంతాలన్నీ చూపించి ఎస్టిమేషన్ అడగడం జరిగింది. త్వరలో సోలార్ ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే అంశం మీద ఎస్టిమేషన్ వచ్చిన తర్వాత చేయవలసిన పనుల గురించి ఈరోజు సమావేశంలో చర్చించడం అయినది. అదేవిధంగా అర్ధవీడు మండలం మాగుటూరు తండా వరకు ఉన్నటువంటి ఏపీ ఫైబర్ నెట్ కేబుల్ ను శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయం వరకు తీసుకొని వచ్చుటకు సంబంధిత అధికారులతో మాట్లాడేందుకు ఆ సదుపాయం లేని పరిస్థితులు ఉంటే దేవస్థాన కమిటీ తరఫున ఆ కేబుల్ ను ఆ సౌకర్యాన్ని మొత్తాన్ని ఏర్పాటు చేయుటకు ఆర్థిక భారాన్ని తామే మోయవలసి ఉంటుంది అన్న విషయాన్ని కూడా నేటి సమావేశంలో చర్చించడం అయినది. త్వరలో రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్ర స్థాయి యాదవ సంఘాల ప్రముఖులను కలుపుకొని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు సహకారంతో కేంద్ర మంత్రి సంబంధిత అంశాల మీద అభ్యర్థిస్తామని కూడా ఈ సమావేశంలో తీర్మానించడం అయినది.నేటి ఈ ఆలయ కమిటీ కార్యవర్గ సమావేశంలో కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్,ఆలయ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, కమిటీ సభ్యులు బొరిగోర్ల గాలయ్య యాదవ్, యానా వెంకటేశ్వర్లు యాదవ్,నక్క శ్రీనివాస్ యాదవ్, రాగాల ఈశ్వర్ యాదవ్, గొర్ల రామయ్య యాదవ్ చింతలపూడి పెద్దిరాజు యాదవ్ కుర్ర శివ యాదవ్, కుర్ర ఏడుకొండలు యాదవ్ పాల్గొన్నారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ప్రకృతి ప్రేమే...వినాయక పూజ !



భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్ఠించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

# గాజాలో మానవ కల్పిత క్షామం



లేని కరవును సృష్టించి గాజాను నాశనం చేస్తున్న ఇజ్రాయెల్ దుర్మార్గాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు గట్టిగా ప్రయత్నించక తప్పదు. కొన్ని నెలలుగా గాజాలో సహాయ కార్యక్రమాలు సాగిస్తున్న అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు, సహాయ సంస్థలు, డాక్టర్లు గాజా తీవ్ర దుర్భిక్షం అంచుల్లో ఉందని హెచ్చరిస్తున్నాయి. గాజాలో తిండిలేక ప్రతిరోజూ అనేక వందలాది మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నా, గాజాలో తాండవిస్తున్న తీవ్రకరవు, కాటకాలకు సంబంధించిన హృదయ విదారక కథనాలను పదేపదే ప్రపంచ దేశాలకు గాజా పౌర రక్షణ బృందాలు చాటి చెబుతున్నా ఇజ్రాయెల్ మాత్రం గత 22 నెలలుగా జాతి విధ్వంసక యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ కథనాలన్నీ కేవలం కట్టుకథలుగా తోసిపుచ్చుతోంది. ఇజ్రాయెల్ మిత్ర దేశాలు నామమాత్రపు ఆందోళన వ్యక్తం చేయడం తప్ప మరేమీ చేయడం లేదు. గతవారం ఐక్యరాజ్యసమితి మద్దతు గల ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేస్ క్లాసిఫికేషన్(ఐపిసి) గాజా నగరంలోను, పరిసర ప్రాంతాల్లోనూ మానవ కల్పిత క్షామం తాండవిస్తోందని అధికారికంగా నిర్ధారించింది. పశ్చిమాసియాలో ఇటువంటి పరిస్థితి రావడం ఇదే మొదటిసారి. ఇక్కడ 5 లక్షల మందికి పైగా ఘోరమైన ఆకలితో అలమటిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితి నిపుణులు చెప్పారు. ప్రతి ఐదు కుటుంబాల్లో కనీసం ఒక కుటుంబమైనా తీవ్ర ఆహార కొరతలను ఎదుర్కొంటోందని, అలాగే పిల్లల్లో ప్రతి మూడో పిల్లవాడు లేదా అంతకన్న ఎక్కువ మంది తిండిలేక అలమటిస్తున్నారని ఐపిసి వెల్లడించింది. రోజూ ప్రతి పదివేల మందిలో కనీసం ఇద్దరైనా తిండిలేక దాపురించే రోగాలతో ప్రాణాలు కోల్పోతున్నారని వివరించింది. ఇజ్రాయెల్ ఒక పద్ధతి ప్రకారం అడ్డంకులు సృష్టిస్తున్నందువల్లే పాలస్తీనా భూభాగంలోకి ఆహారం వెళ్లడం లేదని యుఎన్ ఎయిడ్ చీఫ్ ఫ్లెచర్ స్పష్టం చేయడం గమనార్హం. ప్రఖ్యాత సంస్థ ఏదైనా అలాంటి విధ్వంసక నివేదికను వెల్లడిస్తే రణదాహంతో అల్లాడుతున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై ప్రభావం చూపిస్తుందని, అతని హృదయాన్ని ద్రవింప చేస్తుందని భావించడం పొరపాటే అవుతుంది. ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ గాజా సిటీలో ఎలాంటి కరవు లేదని వాదిస్తోంది. యుఎన్ నివేదిక హమాస్ ఉగ్రవాద సంస్థ చెప్పిన అబద్ధాల ఆధారంగా తయారు చేసిందని మండిపడింది. 2007 నుంచి ఇజ్రాయెల్ ముట్టడిలో ఉన్న గాజాలో నిత్యావసరాలు, మరే వస్తువులు ప్రవేశించకుండా ఇజ్రాయెల్ సుదీర్ఘకాలంగా ఆంక్షలు విధించింది. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి చేసిన తరువాత ఆ ఆంక్షలను మరీ కఠినతరం చేసింది. యుద్ధ విరమణ ఒప్పందాన్ని నెతన్యాహు ఉల్లంఘించిన తరువాత 2025 మార్చి 25 న గాజాలో ఎలాంటి నిత్యావసరాలు లేదా వస్తువులు ప్రవేశించకుండా మూడు నెలల పాటు ఇజ్రాయెల్ దిగ్బంధించింది. ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో ఇదివరకు నిర్వహించిన ఆహార పంపిణీ వ్యవస్థకు బదులుగా అమెరికా ఇజ్రాయెల్ సాయంతో ఏర్పాటైన గాజా హ్యూమనిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్‌ఎఫ్) అనే కొత్త సంస్థ ఏర్పాటైన తరువాత పరిమితంగా ఆహారాన్ని అందించడం జరుగుతోంది. దిగ్బంధంతోపాటు ఆహార పంపిణీపై ఇజ్రాయెల్ నియంత్రణ ఉండడంతో వేలాది మంది ఆకలి మంటలకు బలైపోతున్నారు. జిహెచ్‌ఎఫ్ కొద్దిగా ఏర్పాటు చేసిన ఆహార పంపిణీ కేంద్రాలకు అన్నార్తులైన పాలస్తీనియన్లు పరుగులు తీస్తుండడం, రద్దీని అదుపు చేయడానికి అన్న సాకున వారిపై ఇజ్రాయెల్ దళాలు, జిహెచ్‌ఎఫ్ వాలంటీర్లు కాల్పులు జరపడం నిత్యకృత్యమైపోతోంది. గత మే నెల నుంచి 1300 కన్నా ఎక్కువమంది పాలస్తీనియన్లు ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని అంతర్జాతీయ సమాజం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా, తాజాగా కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ అంగీకరించిందని ఖతార్, ఈజిప్టు దేశాలు ముందుకు తీసుకు వచ్చినా, కొత్తగా మళ్లీ నేరాలకు పాల్పడడానికి సిద్ధమవుతున్న రీతిలో గాజా సిటీని పూర్తిగా ఆక్రమించుకోడానికే ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేస్తోంది. గాజా నగరానికి ఉత్తరాన ఉన్న జబాలియాలోని శరణార్థుల శిబిరాలపై ఆదివారం రాత్రంతా దాడులు కొనసాగాయి. వైమానిక దాడులతోపాటు, ట్యాంకులతోనూ విరుచుకుపడుతోంది. గడిచిన 24 గంటల్లో 64 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు. గాజా సిటీలోని నాజర్ ఆస్పత్రిపై సోమవారం జరిపిన దాడుల్లో ముగ్గురు జర్నలిస్టులతోపాటు కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 అక్టోబర్ 7న మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటివరకు 62 వేల మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. లక్షలాది మంది గాయపడ్డారు. 200 మందికిపైగా మీడియా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. గాజా సిటీ లక్షంగా చేపట్టిన ఆపరేషన్‌కు ఇజ్రాయెల్ 60 వేల మందితో రిజర్వు దళాలను రంగం లోకి దింపింది. మొత్తం గాజా స్ట్రిప్‌ను తన ఆధీనం లోకి తెచ్చుకోవాలన్న రణకాంక్షతో ఇజ్రాయెల్ పేట్రేగిపోతోంది. హమాస్‌ను ఓడించి, బందీలను విడిపించేవరకు తాము నిద్రపోయేది లేదని ఇజ్రాయెల్ చెబుతోంది. గాజాలో పాలస్తీనియన్ల జీవితాలను, సమాజాన్ని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టేయాలన్నదే తన ఏకైక లక్షం. రణకాంక్షతో ఇజ్రాయెల్ పేట్రేగిపోతోంది. ప్రపంచ దేశాల సాక్షిగా 2.3 మిలియన్ ప్రజలకు వ్యతిరేకంగా అత్యంత క్రూరమైన నేరాలు సాగుతున్నాయి. ఇకనైనా ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్ దురాగతాల ను కొనసాగనీయకుండా నివారించే ప్రయత్రం చేయక తప్పదు.

# ఆధునిక బానిసత్వం అమానవీయం



'నేను వెయ్యి మంది బానిసలకు విముక్తి కల్పించాను. వారు బానిసలని తెలిస్తే నేను ఇంకా ఎక్కువమందిని విడిపించగలిగే వాడిని' అని బానిసత్వం నిర్మూలనవాది హ్యారియెట్ టబ్ మాన్ అన్నారు. ఆమె మాటలు ఓ చేదు వాస్తవాన్ని బయటపెడు తున్నాయి. బానిసత్వం చట్టం చేసినంత మాత్రాన అంతరించి పోదు. అజ్ఞానం, భయం, బలహీనత ఉన్న చోట అది కొనసాగుతూనే ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు చట్టబద్ధంగా రద్దు చేసినప్పటికీ, బానిసత్వం మరో రూపంలో వృద్ధి పొందుతూనే ఉంది. వెట్టి చాకీరీ, మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, వలస కార్మికుల నిర్బంధ పని, దుర్వినియోగం రూపంలో సాగుతోంది. ఈ సంకెళ్లు ఇనుప సంకెళ్లు కాకపోవచ్చు. కానీ లక్షలాదిమందిని అలాగే కఠినంగా బంధిస్తున్నాయి. బానిసత్వం గత చరిత్ర అని నమ్మడంలో ప్రమాదకరమైన ఆత్మసంతృప్తి ఉంటుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఐదు కోట్లమంది ఆధునిక బానిసత్వంలో బలవంతపు శ్రమలోనో, బలవంతపు వివాహ వ్యవస్థలోనో చిక్కుకున్నారు. ఈ సంఖ్యే మన భ్రమలను కూప్పకూలుస్తోంది. బానిసత్వం కేవలం పేరు మారింది. కాంట్రాక్టర్లు దీనిని ఉపాధి అంటారు. అక్రమ రవాణాదారులు దీనిని వలస అవకాశాలు అని వ్యవహరిస్తారు. ప్రభుత్వాలు దీనిని అక్రమ చొరబాటుదారులుగా ముద్ర వేస్తాయి. అయినా ప్రాథమికంగా అదే పాత పద్ధతి. గౌరవం ఉండదు, ఎన్నుకునే వీలు ఉండదు, బలవంతంగా సేవ చేయక తప్పదు. 'జ్ఞానం మనిషిని బానిసగా ఉండడానికి అనర్హుడిని చేస్తుంది' అని బానిసత్వం నిర్మూలనవాది ఫ్రెడరిక్ డగ్లస్ హెచ్చరించాడు. అయినా నేడు లక్షలాదిమంది కార్మికులకు తమ బానిసత్వాన్ని ప్రశ్నించే జ్ఞానం కానీ, ధైర్యం కానీ లేదు. ముఖ్యంగా వలస కార్మికులు సులక్షంగా చిక్కుతారు. వారికి స్థానిక భాష మాట్లాడడం రాదు. చట్టాలు తెలియవు, మనుగడ సాగించాలంటే పని చేయాల్సిందే. యజమానులు, దళారులు ఈ బలహీనతను ఉపయోగించుకుని వారి జీవితాలను చీప్ లేబర్‌గా ఉపయోగించుకుంటున్నారు. మరో దారుణం ఏమిటం ప్రజాస్వామ్యం, మానవహక్కులు, ప్రపంచ పాలన గురించి గొప్పలు చెప్పుకునే ప్రపంచంలో బానిసత్వం సజీవంగా ఉంది. స్పష్టంగా కన్పించకపోయినా మరుగున దాగి ఉంది. భారతదేశం ఈ హిపోక్రసీకి అతీతం కాదు. బెంగాలీ మాట్లాడే వలస కార్మికుల దుస్థితి ఇందుకు ఉదాహరణ. వారు పశ్చిమబెంగాల్, అసోం పౌరులైనా, బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన శరణార్థులైనా దాదాపు బంగ్లాదేశ్ చొరబాటుదారులనే ముద్ర వేసేస్తున్నారు. ఈ కార్మికులు వివక్షకు గురవుతున్నారు. వారిని బయటి వ్యక్తులు అని పిలుస్తూ, సమాజం వారి దోపిడీని సమర్థిస్తోంది. ఆ ముద్రపడిన తర్వాత ఈ కార్మికులు, మురికి పనులు, అత్యంత ప్రమాదకరమైన ఉద్యోగాల్లో బలవంతంగా నెట్టివేయబడతారు. భద్రతా పరికరాలు ఉండవు, మురుగునీరు శుభ్రపరచడం, కాంట్రాక్టులు లేకుండానే నిర్మాణ కార్మికులుగా, పెద్దగా వేతనాలు, గౌరవం లేని పని మనుషులుగా పని చేస్తున్నారు. చాలా మందిని ముందే అప్పురూపంలో డబ్బు చెల్లించి బలవంతంగా పనుల్లో చేర్చుకుంటారు. అప్పులు తీరవు, తిరిగి చెల్లించలేరు. అప్పులు పెరిగిపోతూనే ఉంటాయి. నిర్మొహమాటంగా మాట్లాడితే ఇది బానిసత్వం. కార్మికులకు గౌరవం లేకుండా, బలవంతంగా పని చేయించడం, చట్టపరమైన రక్షణ నిరాకరించడం, దీనిని వలసదోపిడీ అని తోసిపుచ్చడం దారుణం. భారతదేశంలో రోహింగ్యాలు, బంగ్లా శరణార్థుల పట్ల వ్యవహిస్తున్న తీరు ఇంకా దారుణం. వారికి దేశం లేదు. ఎదురించే సత్తా, నోరు లేదు. చెత్త ఎరుకోవడం వంటి దిగజారుడు పనులలోకి వారిని నెట్టివేస్తున్నారు. వారి విలువను, వారు ఆర్థిక వ్యవస్థకు చేసే ప్రయోజనంతోనే బేరీజు వేస్తారు. ప్రజాస్వామ్య విలువల గురించి గొప్పగా చెప్పుకునే భారతదేశం ఈ వైరుధ్యాన్ని తప్పించుకోలేదు. మానవహక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉంది. ప్రపంచంలో ఇతర దేశాలను వేలెత్తి చూపించే ముందు యూరప్ తన మనస్సాక్షిని స్వయంగా పరీక్షించుకోవాలి. సిరియా, లెబనాన్, అఫ్ఘానిస్తాన్‌ల నుంచి యుద్ధ సమయంలో పారిపోయిన శరణార్థులు భద్రతకోసం యూరప్ చేరుతున్నారు. కానీ, కొత్త సంకెళ్లలో చిక్కుకుంటున్నారు. ఇటలీలో సిరియనా వలసదారులు తక్కువ జీతాలకు పంటలు పండిస్తారు.

# ఆసియా కప్ కోసం జాబితా ప్రకటించిన 6 దేశాల జట్లు







ఆసియా కప్ టోర్నీ ప్రారంభం కావడానికి ఇంకా 2 వారాల సమయం మాత్రమే ఉంది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో మొత్తం 8 ఆసియా జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్తాన్ గ్రూప్ ఏలో ఉన్నాయి. దాయాది జట్లు ఇప్పటికే తమ జట్లను ప్రకటించాయి. 2 గ్రూపుల్లోని 3-3 జట్లు తమ జట్లను ప్రకటించాయి, మరో 2 జట్లు ఆటగాళ్ల జాబితా విడుదల చేయాల్సి ఉంది. అయితే 6 జట్లలోని ఆటగాళ్ల వివరాలు ఇవి. ఆసియా కప్ 2025లో భాగంగా సెప్టెంబర్ 9 నుంచి 19 వరకు గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 8 జట్ల మధ్య 12 లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని అన్ని జట్లతో ఒక్క మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత 2 గ్రూపుల నుంచి టాప్ 2 జట్లు సూపర్ ఫోర్‌కు చేరుకుంటాయి. మిగిలిన 4 జట్లు ఇంటిదారి పడతాయి. గ్రూప్ %ూ , దీ% ల నుండి మూడేసి జట్లు తమ ఆటగాళ్లను ప్రకటించాయి. **గ్రూప్ ఏ జట్ల వివరాలు:భారత జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, సంజూ శాంసన్ జితేశ్ శర్మ, అక్షర్ పటేల్, రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్.పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అలీ ఆగా (కెప్టెన్), ఫహీమ్ అష్రఫ్, అబ్రార్ అహ్మద్, ఫఖర్ జమాన్, హారిస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం జూనియర్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.ఒమన్ జట్టు: జతిందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మిర్జా, సుఫ్యాన్ యూసుఫ్, ఆశిష్ ఒడెడేరా, వినాయక్ శుక్లా, ఆమిర్ కలీమ్, మహ్మద్ నదీమ్, సుఫియాన్ మహమూద్, ఆర్యన్ బిష్త్, హస్నైన్ అలీ షా, ఫైసల్ షా, మహ్మద్ ఇమ్రాన్, కరణ్ సోనవాలే, జిక్రియా ఇస్లాం, నదీమ్ ఖాన్, షకీల్ అహ్మద్, సమయ్ శ్రీవాస్తవ. **గ్రూప్ బీ జట్ల వివరాలు:** అఫ్ఘనిస్తాన్ జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రెహ్మానుల్లా గుర్బాజ్, దర్విష్ రసూలి, సెడిఖుల్లా అటల్, కరీమ్ జనత్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, అల్లాహ్ గజన్‌ఫర్, నూర్ అహ్మద్, ఫరీద్ మాలిక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, నవీన్-ఉల్-హక్, ఫజల్‌హక్ ఫరూఖీ.బంగ్లాదేశ్ జట్టు: లిటన్ దాస్ (కెప్టెన్), తంజీద్ హసన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జేకర్ అలీ అనిక్, పర్వేజ్ హుస్సేన్ ఇమోన్, షమీమ్ హుస్సేన్, ఖాజీ నూరుల్ హసన్ సోహన్, రిషద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, మెహెదీ హసన్, తంజీమ్ హసన్ సాకిబ్, షోరుఫుల్ ఇస్లాం, షైఫ్ ఉద్దీన్, తస్కిన్ అహ్మద్. హాంగ్‌కాంగ్ జట్టు: యాసిమ్ ముర్తజా (కెప్టెన్), బాబర్ హయాత్, నసరుల్లా రాణా, మార్టిన్ కోయెట్జీ, అన్షుమాన్ రాథ్, జీషన్ అలీ, నిజాకత్ ఖాన్ మహ్మద్, కల్హాన్ మార్క్ చల్లా, ఆయుష్ ఆశిష్ శుక్లా, మహ్మద్ ఎజాజ్ ఖాన్, ఆదిల్ మహమూద్, హరూన్ మహ్మద్ అర్షద్, అలీ హసన్, షాహిద్ వాసిఫ్, అతిక్ ఉల్ రెహ్మాన్ ఇక్బాల్, కించిత్ షా, గజన్‌ఫర్ మహ్మద్, మహ్మద్ వహీద్, అనాస్ ఖాన్, ఎహ్సాన్ ఖాన్.

# లేడీ పోలీస్ ఆఫీసర్‌కి ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్



జైపూర్ క్రీడాకారులు క్రీడా పోటీలలో నిరంతరం బంగారు పతకాలు సాధిస్తున్నారు. జైపూర్‌కు చెందిన కచ్నార్ చౌదరి రీసెంట్‌గా చెన్నైలో జరుగుతున్న సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో 15.75 మీటర్ల దూరంతో షాట్‌పుట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. అంతకు ముందు ఆమె రాష్ట్ర ఛాంపియన్ షిప్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం గెలుచుకుంది. సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ఆట మరింత మెరుగుపడింది. అయితే, ఆమె ఇంకా తన అత్యుత్తమ ప్రతిభను సాధించలేకపోయింది.ఇది ఆమెను ఒలింపిక్స్ రేసులో ఉంచుతుంది. కాచ్నార్ కాకుండా రాజస్థాన్‌కు చెందిన నలుగురు క్రీడాకారులు సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో టాప్-10లో చోటు దక్కించుకున్నారు.అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీస్ క్రీడలలో, కచ్నార్ చౌదరి షాట్‌పుట్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం , డిస్కస్ త్రోలో రజత పతకాన్ని గెలుచుకున్నారు. రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో కచ్నార్ 18.41 మీటర్ల జాతీయ రికార్డు కంటే కేవలం 3.5 మీటర్ల వెనుకబడి బంగారు పతకాన్ని కూడా గెలుచుకుంది. కచ్నార్ వరుసగా రెండుసార్లు ప్రపంచ పోలీస్ క్రీడలలో పతకాలు సాధించింది. ప్రపంచ పోలీస్ క్రీడల్లో 70 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. దీనితో పాటు అమెరికాలోని అలబామాలోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన ప్రపంచ పోలీస్ , ఫైర్ గేమ్స్‌లో కచ్నార్ చౌదరి బంగారు పతకం గెలుచుకున్నారు.కచ్నార్ చౌదరి తన షాట్‌పుట్ ఆటను 9 సంవత్సరాల క్రితం ప్రారంభించారు, అప్పటి నుండి ఆమె అనేక పోటీలలో బంగారు , వెండి పతకాలను గెలుచుకుంది. కచ్నార్ చౌదరి తండ్రి పరేష్ చౌదరి కూడా షాట్‌పుట్ , డిస్కస్ త్రోయర్. చెన్నైలో జరిగిన సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో సీనియర్ విభాగంలో కచ్నార్ చౌదరికి ఇది మొదటి బంగారు పతకం.ఈ పోటీలో ఆమె తన రెండవ ప్రయత్నంలో 15.41 మీటర్లు నాల్గవ ప్రయత్నంలో 15.75 మీటర్ల దూరం ప్రయాణించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె ముంబైలోని రిలయన్స్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో ప్రాక్టీస్ చేస్తోంది.కచ్నార్ చౌదరికి 19 సంవత్సరాల వయసులో రైల్వేస్‌లో ఉద్యోగం వచ్చింది. దీని తర్వాత ఆమె రాజస్థాన్ పోలీస్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె రాజస్థాన్ పోలీస్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. భారతదేశంలో వివిధ దేశాలలో జరిగిన పోలీస్ గేమ్స్ వంటి అనేక పోటీలలో ఆమె అనేక పతకాలు గెలుచుకుంది. కచ్నార్ చౌదరి ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కూడా బంగారు పతకం గెలుచుకున్నారు. వివిధ పోటీలలో నిరంతరం పతకాలు సాధించడం ద్వారా, కచ్నార్ రాజస్థాన్ పోలీస్ పేరును ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిస్తోంది. ఆమెను అనేకసార్లు సత్కరించారు. క్రీడలతో పాటు, కచ్నార్ చౌదరి చదువులో కూడా టాపర్‌గా నిలిచింది. ఆమె 12వ తరగతిలో 90% మార్కులు సాధించి బిఎ, ఎంఎ (ఇంగ్లీష్)లో ఫస్ట్ డివిజన్ సాధించింది. ప్రస్తుతం కచ్నార్ ఎల్‌ఎల్‌బి చదువుతోంది. క్రీడలను చదువుతో సమతుల్యం చేసుకోవడం చాలా కష్టమని కచ్నార్ చౌదరి అంటున్నారు. క్రీడలు , చదువు రెండింటిలోనూ విజయం సాధించాలంటే నిరంతరం కష్టపడి పనిచేయాలి. 1999 మే 17న చురు జిల్లాలోని సుజన్‌గఢ్ పట్టణంలో జన్మించారు. కచ్నార్ చౌదరి తల్లి అనితా సింగ్ తండ్రి పరేష్ చౌదరి రాజస్థాన్ విద్యా శాఖలో పనిచేస్తున్నారు. కచ్నార్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.76 లక్షల మంది, యూట్యూబ్‌లో 1 లక్ష మంది. ఫేస్‌బుక్‌లో 3.09 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. తన తొలి అంతర్జాతీయ క్రీడను 19 సంవత్సరాల వయసులో ఆడింది, అక్కడ ఆమె రాజస్థాన్ నుండి షాట్ పుట్‌లో అతి పిన్న వయస్కురాలైన అథ్లెట్. కచ్నర్ తన షాట్ పుట్ ఆట కోసం వివిధ ప్రదేశాలలో శిక్షణ పొందింది. ఆమె జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోచ్ వీరేంద్ర పూనియాతో కలిసి చాలా కాలం పాటు ప్రాక్టీస్ చేసింది. కచ్నర్ చౌదరి ఇప్పటివరకు 2024లో ఇంటర్-స్టేట్ నేషనల్‌లో షాట్‌పుట్‌లో 16.76 మీటర్లు చేసింది, ఇది ఆమె వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన. 18 సంవత్సరాల వయస్సు నుండి, కచ్నర్ చౌదరి అనేక టోర్నమెంట్లలో బంగారు పతకాలు గెలుచుకుంది. ఆమె ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు , ఓపెన్ నేషనల్ గేమ్స్‌లో బంగారు , వెండి పతకాలు గెలుచుకుంది. 2016లో జరిగిన జూనియర్ నేషనల్ యూత్ నేషనల్‌లో కచ్నర్ బంగారు పతకాలు గెలుచుకుంది.2018లో గౌహతిలో జరిగిన జాతీయ అంతర్-రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలుచుకుంది. ఆమె 2019లో దక్షిణాసియా క్రీడలలో కాంస్య పతకాన్ని, 32వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది కాకుండా, కచ్నార్ అనేక ఓపెన్ టోర్నమెంట్లలో బంగారు , వెండి పతకాలను గెలుచుకున్నాడు.

# బంగారు పతకం కైవసం చేసుకున్న మీరాబాయి చాను



టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత మీరాబాయి చాను కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో భాగంగా ఆమె సోమవారం మొత్తం 193 కిలోల (84 కిలోలు ం 109 కిలోలు) బరువును ఎత్తింది. టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను మీరాబాయి చాను బద్దలు కొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. 84 కిలోల తన ప్రారంభ స్నాచ్ ప్రయత్నంలో మీరాబాయి కాస్త అసౌకర్యానికి గురైంది. ఆమె కుడి మోకాలిలో నొప్పి రావడంతో ఇబ్బందిపడింది. కానీ ఆమె తన పట్టువిడవకుండా రెండో ప్రయత్నంలో దీన్ని క్లియర్ చేసింది. అయితే 89 కిలోల మూడో ప్రయత్నంలో ఆమె విఫలమైంది. తదుపరి ప్రయత్నంలో ఆమె క్లీన్ అండ్ జెర్క్‌లో ఏకంగా 105 కిలోల బరువును ఎత్తింది. తరువాత దాన్ని109 కిలోలకు పెంచింది. అయితే 113 కిలోల చివరి ప్రయత్నాన్ని ఆమె పూర్తి చేయలేకపోయింది. అయితే టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను బద్దలుగొట్టిన ఆమె గోల్డ్‌ను కైవసం చేసుకుంది.మలేషియా క్రీడాకారిణి ఐరీన్ హెన్రీ 161 కిలోలు (73 కిలోలు ం 88 కిలోలు) ఎత్తి రజతం గెలుచుకుంది. వేల్స్ క్రీడాకారిణి నికోల్ రాబర్ట్స్150 కిలోలు ఎత్తి (70 కిలోలు ం 80 కిలోలు) కాంస్యం సాధించింది.31 ఏళ్ల మీరాబాయి పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన తర్వాత 49 కిలోల విభాగం నుంచి దిగువకు వచ్చింది. అయితే ఇకపై ఈ విభాగం ఒలింపిక్స్‌లో కనిపించదు. మీరాబాయి చాను గత ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్‌లో 4వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఆమె మళ్లీ పోటీపడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 48 కిలోల వెయిట్‌లిఫ్ట్ విభాగంలో ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ సహా 2 కామన్వెల్త్ గేమ్స్ పతకాలు గెలుచుకుంది. అయితే ఆమె 2018 నుంచి ఈ విభాగంలో పోటీ పడలేదు.ఇంగ్లాండ్ వేదికగా 2022 ఆగస్టులో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను భారత్‌కు బంగారు పతకం అందించింది. 49 కిలోల విభాగంలో స్టార్ వెయిట్ లిఫ్టర్ 201 కేజీల బరువు ఎత్తి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించింది. కాగా చానుపై హాలీవుడ్ స్టార్, 'థోర్' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రిస్ హేమ్స్‌వర్త్ ప్రశంసలు కురిపించారు. ఇందుకు ఆమె యోగ్యురాలు అంటూ కొనియాడారు.పసిడి పతకం సాధించిన అనంతరం చాను ఇందుకు సంబంధించిన ఫొటోలను తన ట్విటర్ ఖాతాలో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బరువులు ఎత్తడాన్ని ఉద్దేశిస్తూ సౌరభ్ సిన్హా అనే యూజర్ ఆమె ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ, 'థోర్ తన సుత్తిని వదులుకునే సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశాడు. దాన్ని క్రిస్ హేమ్స్‌వర్త్ ట్విటర్ ఖాతాకు ట్యాగ్ చేశాడు. కాగా దీనిపై హాలీవుడ్ స్టార్ స్పందిస్తూ, సిక్కింకు చెందిన చానును ప్రశంసించారు. 'ఆమె యోగ్యురాలు. కంగ్రాట్స్ సైఖోమ్. నువ్వో లెజెండ్' అంటూ ట్వీట్ చేశారు. థోర్ సినిమాల్లో ప్రత్యేకమైన సుత్తితో హేమ్స్‌వర్త్ కనిపించిన విషయం తెలిసిందే. ఆ సుత్తిని ఎత్తగల ప్రత్యేక శక్తులు అతడికే ఉంటాయి.

# స్మరాన్ రవిచంద్రన్ పై కన్నేసిన కావ్యా మారన్



మహారాజా టీ20 లీగ్‌లో 22 ఏళ్ల స్మరాన్ రవిచంద్రన్ బ్యాటింగ్ చూస్తుంటే ముచ్చటేస్తుంది. ఆగస్టు 23న జరిగిన మ్యాచ్‌లో, స్మరాన్ రవిచంద్రన్ ప్రస్తుత మహారాజా టీ20 లీగ్ సీజన్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో అతను 52 బంతుల్లో బీభత్సం సృష్టించాడు. దీంతో జట్టు గెలవడమే కాకుండా లీగ్‌లో 4 రికార్డులు కూడా ప్రస్తుతానికి అతని పేరు మీద ఉన్నాయి. ఆగస్టు 23న మహారాజా టీ20 లీగ్ 2025లో గుల్బర్గా మిస్టిక్స్ వర్సెస్ బెంగళూరు బ్లాస్టర్స్ మధ్య ఒక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో, బెంగళూరు బ్లాస్టర్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 7 వికెట్లకు 164 పరుగులు చేసింది. ఇప్పుడు గుల్బర్గా మిస్టిక్స్ నిర్దేశించిన 165 పరుగుల లక్ష్యాన్ని 4 బంతుల ముందుగానే 4 వికెట్లు కోల్పోయి సాధించింది. అంటే, గుల్బర్గా మిస్టిక్స్ ఈ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ మ్యాచ్‌లో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే స్మరాన్ రవిచంద్రన్ విధ్వంసక బ్యాటింగ్. ఈ సీజన్‌లో 22 ఏళ్ల స్మరాన్ చేసిన అతిపెద్ద ఇన్నింగ్స్. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే అతను ఔట్ కాలేదు. అంటే, అతను క్రీజులోకి అడుగుపెడితే, మ్యాచ్ గెలిచిన తర్వాతే తిరిగి పెవిలియన్ చేరాడు. స్మరాన్ రవిచంద్రన్ 52 బంతులు ఎదుర్కొని అజేయంగా 89 పరుగులు చేశాడు. 171 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో ఆడిన అతని ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. స్మరాన్ ఈ బ్యాటింగ్ కారణంగా, అతని జట్టు గుల్బర్గా మిస్టిక్స్ బెంగళూరు బ్లాస్టర్స్‌పై గెలవడమే కాకుండా, తన పేరు మీద 4 రికార్డులు కూడా సృష్టించాడు. 52 బంతుల్లో 89 పరుగులు చేసిన తర్వాత, స్మరాన్ రవిచంద్రన్ మహారాజా టీ20 లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో 8 ఇన్నింగ్స్‌లలో అతను 391 పరుగులు చేశాడు. అదే సమయంలో సిక్సర్లు కొట్టే విషయంలో అతనికి దగ్గరగా ఎవరూ లేరు. అతను ఇప్పటివరకు 25 సిక్సర్లు కొట్టాడు. ప్రస్తుత మహారాజా టీ20 లీగ్ సీజన్‌లో 20 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన ఏకైక బ్యాట్స్‌మన్ అతనే. దీంతో పాటు, అతని బ్యాటింగ్ సగటు 97.75 కూడా ప్రస్తుత మహారాజా టీ20 లీగ్ సీజన్‌లో అత్యధికం. ఇప్పటివరకు అత్యధికంగా ఐదుసార్లు యాభైకి పైగా స్కోర్లు చేసిన బ్యాట్స్‌మన్‌గా స్మరాన్ రవిచంద్రన్ నిలిచాడు.22 ఏళ్ల స్మరాన్ రవిచంద్రన్‌పైనే కావ్య మారన్ కూడా పందెం వేసింది. కావ్య మారన్ ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ప్రత్యామ్నాయ ఆటగాడిగా అతనిని అనుసంధానించింది. ఆడమ్ జంపా స్థానంలో అతన్ని తీసుకున్నారు. అయితే, ఫీల్డింగ్ ప్రాక్టీస్ సమయంలో స్మరాన్ రవిచంద్రన్ గాయపడ్డాడు. దీని కారణంగా అతను ఐపీఎల్ 2025 నుంచి బయటపడాల్సి వచ్చింది. ఆ తర్వాత హర్ష్ దుబేను అతని స్థానంలో నియమించింది.



# ఇద్దరిని రిలీజ్ చేయనున్న బెంగళూరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18 ఛాంపియన్స్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వచ్చే సీజన్‌కు ముందు తమ ఆటగాళ్లలో చాలా మందిని నిలుపుకోవడం ఖాయం. అయితే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇద్దరు ఆటగాళ్లను నిలుపుకోలేకపోతుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ప్రత్యామ్నాయంగా వచ్చే ఆటగాళ్లను తదుపరి సీజన్ కోసం నిలుపుకోవచ్చు. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన ఆటగాళ్లను జట్టులో నిలుపుకోలేరు. ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను తీసుకువచ్చింది. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ ముప్పు కారణంగా ఐపీఎల్ 2025 కొన్ని వారాల పాటు వాయిదా పడింది. ఫలితంగా, జాకబ్ బెథెల్, లుంగి న్గిడి ఫైనల్ మ్యాచ్‌లకు అందుబాటులో లేరు. ఇంతలో, ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసింది. ఐపీఎల్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో ఆర్‌సీబీ తరపున ఆడిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజ్జరబానీని కూడా జట్టు నుంచి తొలగించనున్నారు. ఎందుకంటే, ముజ్జరబానీని తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. అతన్ని నిలుపుకోలేరు. స్వదేశానికి తిరిగి వచ్చిన జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్‌ను ఆర్‌సీబీ ఎంపిక చేసింది. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన సీఫెర్ట్‌ను జట్టులో నిలుపుకోలేరు. అందువల్ల, ఆర్‌సీబీ వచ్చే సీజన్‌కు బ్లెస్సింగ్ ముజారబాని, టిమ్ సీఫెర్ట్‌లను నిలుపుకోలేకపోతుంది.

# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్




అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

# వెంకటేశ్‌తో వివి వినాయక్ మరో సినిమా?





టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.


ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపుతున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా




హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.

# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి




క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.



# పరమ్ సుందరి... విమర్శలకు జాన్వీ చెక్

సిద్దార్థ్ మల్హోత్రా-జాన్వీ కపూర్ జంటగా తుషార్ జలోటా దర్శకత్వంలో 'పరమ్ సుందరి' చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అవుతోంది. మరికొన్ని గంటల్లోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ మలయాళి యవతి పాత్రలో మెప్పించబోతుంది. దీక్షా పట్టా సుందరై దామోదరం పిళ్లై పాత్రలో జాన్వీ కనిపించనుంది. అయితే జాన్వీ కపూర్ ఇలా మలయాళ యువతి పాత్రలో నటించడంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓ హిందీ నటి మాప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించడం ఏంటని మాలీవుడ్ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. శ్రీదేవి కుమార్తె కావడంతోనేనా: దీనిలో భాగంగా కొంతమంది మాలీవుడ్ నటీమణులు జాన్వీని విమర్శించారు. ఆ పాత్రలో నటించే అవకాశం తుషార్ తమకు ఇవ్వకుండా హిందీ యువతికి ఇవ్వడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. జాన్వీకంటే గొప్పగా తాము నటించగలమని..ఆ పాత్ర తమతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేసారు. జాన్వీ లాంటి పెద్ద కుటుంబం నుంచి వచ్చిన నటీమణులు వల్ల తమ లాంటి వారికి అవకాశం రావడం లేదని ఆవేదన చెందారు. మొత్తంగా ఈ సినారే లో జాన్వీ ఎక్కువగా హైలైట్ అయింది. తాజాగా ఈ విమర్శలకు జాన్వీ తెలివిగా ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేసింది. పరమ్ సుందరి తాను కేవలం కేరళ యువతి పాత్రలో మాత్రమే కాకుండా తమిళ యువతిగాను కనిపిస్తానంది. తన మూలాలు కేరళలో లేవని...తనది కానీ, తన తల్లి శ్రీదేవి గాను మలయాళీలు కాదంది. కానీ అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు తానుప్పుడూ గౌరవిస్తానని...అక్కడ వాతావరణం....క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో తాను నటించడం ఓ అదృష్టంగా పెర్కొంది. పరమ్ సుందరికి ఫ్రీ పబ్లిసిటీ: 'ఓనం' పండుగ ప్రత్యేకత గురించి చెప్పుకొచ్చింది. అవకాశం వస్తే అక్కడ పరిశ్రమలోనూ సినిమాలు చేస్తానంది. దీంతో జాన్వీపై వ్యక్తమవుతోన్న విమర్శలకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడే అవకాశం ఉంది. అయినా ఏ సినిమాలోనైనా హీరోయిన్ గా ఎవర్ని తీసుకోవాలన్నది? ఆ సినిమా డైరెక్టర్ మీద ఆధార పడుతుంది. ఏ ప్రాంతం నటి పాత్రలోనైనా నటీమణులు నటించే స్వేచ్ఛ ఉంది. కానీ ఇక్కడ జాన్వీ శ్రీదేవి కుమార్తె కావడంతో? ఆమెనే టార్గెట్ గా విమర్శలు చేసినట్లు హైలైట్ అవుతుంది.

# గాయని కెన్నీషాతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న జయం రవి..

## 'దేవుడిని మోసం చేయలేరు' అంటూ భార్య పోస్ట్!



కోలీవుడ్ నటుడు జయం రవి, ఆయన భార్య ఆర్తి మధ్య జరుగుతున్న విడాకుల వివాదం మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఇటీవల జయం రవి తన స్నేహితురాలు, గాయని కెన్నీషాతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ విషయంపై ఆయన భార్య ఆర్తి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. ఆమె పెట్టిన పోస్ట్ ఇప్పుడు కోలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.విడాకుల కేసు కోర్టులో నడుస్తుండగానే జయం రవి, కెన్నీషా కలిసి బహిరంగంగా కనిపించడం ఇది మొదటిసారి కాదు. గతంలో పలు ఈవెంట్లు, వివాహ వేడుకలకు జంటగా హాజరయ్యారు. అయితే ఈసారి ఏకంగా తిరుమల పుణ్యక్షేత్రానికి వెళ్లడంతో వారిద్దరి ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ పరిణామంపై స్పందించిన ఆర్తి, తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. "ఇతరులను మోసం చేయొచ్చు. నిన్ను నువ్వు మోసం చేసుకోవచ్చు. కానీ దేవుడిని మాత్రం మోసం చేయలేవు" అంటూ ఆమె రాసుకొచ్చారు. భర్త తీరును ఉద్దేశించే ఆర్తి ఈ వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు భావిస్తున్నారు.గత కొద్ది కాలంగా జయం రవి, కెన్నీషా ప్రేమలో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656